RNI No. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

PUBLISHED FROM: KARIMNAGAR | సంపుటి: 17 | సంచిక: 58 | శనివారం, 14 జూన్, 2025 | ఎడిటర్: బి. వెంకటేశం | పేజీలు: 12 | వెల: 5 రూ/-

## వేర్ ఓఎస్ వాచ్‌లలో భూకంప హెచ్చరికలు

గూగుల్ ఈ భూకంప హెచ్చరిక వ్యవస్థను ఆగస్టు 2020లో ఆండ్రాయిడ్ ఫోన్ల కోసం తొలిసారిగా ప్రవేశపెట్టింది. భారతదేశంలో ఈ ఫీచర్ సెప్టెంబర్ 2023 నుంచి ఆండ్రాయిడ్ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. లక్షలాది ఆండ్రాయిడ్ ఫోన్లలోని యాక్సిలరోమీటర్ సెన్సార్ల ద్వారా భూ ప్రకంపనలను గుర్తించి, సర్వర్ల ద్వారా విశ్లేషించి, సమీపంలోని వినియోగదారులకు సెకన్ల ముందే హెచ్చరికలు పంపడం దీని ప్రత్యేకత. ఇప్పుడు ఇదే సాంకేతికత వేర్ ఓఎస్ వాచ్‌లకు విస్తరించడం వల్ల అనేక అదనపు ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఫోన్ దగ్గర లేకపోయినా, సైలెంట్ మోడ్‌లో ఉన్నా, లేదా ఎల్‌టీఈ కనెక్టివిటీ ఉన్న వాచ్‌లు వాడుతున్నా, వినియోగదారులు తమ మణికట్టుపైనే భూకంప హెచ్చరికలను పొందగలరు. భూకంప తీవ్రత అంచనా, భూకంప కేంద్రం నుంచి దూరం వంటి వివరాలు వాచ్ స్క్రీన్‌పై ప్రదర్శితమవుతాయి.




# మృత్యుంజయుడికి మోదీ పరామర్శ ..!

- విశ్వాస్ కుమార్ రమేష్ ను పరామర్శించిన ప్రధాని మోదీ
- హాస్టల్ గోడ అంచు నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నానని తెలిపాడు
- మెడికల్ విద్యార్థులను కూడా ప్రత్యేకంగా పలకరించి వారికి ధైర్యం చెప్పారు.

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన విమాన ప్రమాదంలో అందరూ చనిపోగా.. ఒకే ఒక్కడు సజీవంగా బయటపడ్డాడు. ప్రమాదం జరిగిన తర్వాత తాపీగా బయటకు నడుచుకుంటూ వచ్చి అంబులెన్స్‌లో కూర్చున్నాడు. అతడే మృత్యుంజయుడు విశ్వాస్ కుమార్ రమేష్. ప్రస్తుతం అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిన్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పరామర్శించగా.. ప్రధాని మోదీ నేడు అతడి దగ్గరకు వెళ్లి ప్రత్యేకంగా పరామర్శించారు. అతని దగ్గర నుంచి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు

## తెలంగాణ వ్యాప్తంగా వానలు

- తెలంగాణ అంతటా విస్తరించిన నైరుతి రుతుపవనాలు
- రాష్ట్రంలో రాబోయే ఐదు రోజులు వర్ష సూచన
- దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 40-50 కిలోమీటర వేగంతో గాలులు
- నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని అంచనా
- హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో వర్షం, రోడ్లు జలమయం



# పిటిషన్లపై విచారణ




- కేసు ట్రయల్‌పై అనుమానాలు వ్యక్తం చేసిన జగదీశ్ రెడ్డి
- అపోహలతో విచారణను బదిలీ చేయలేమన్న సుప్రీంకోర్టు
- అనుమానాల నివృత్తికి స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడి

ఇంటర్నెట్ డెస్క్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను ఇవాళ తెలంగాణ హైకోర్టు విచారించింది. తదుపరి విచారణ 20వ తేదీకి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే, 9 ఏళ్ల క్రితం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో రేవంత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్ లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. గచ్చిబౌలి పిఎస్‌లో నమోదైన ఈ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదు దారుడైన పెద్దిరాజుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, గోపన్‌పల్లిలోని వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ గదిని జెసిబితో కూల్చారని పెద్దిరాజు అనే వ్యక్తి రేవంత్ రెడ్డితోపాటు కొండల్ రెడ్డి, లక్ష్మణ్ లపై కేసు పెట్టాడు. తనను కులం పేరుతో దూషించారని పెద్దిరాజు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు.. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ కేసు నమోదు చేశారు. ఈ కేసును 20వ తేదీకి వాయిదా వేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది.ఇక, మరో కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జగదీశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ల పైనా ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తదుపరి విచారణను 20వ తేదీకి వాయిదా వేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఇక కేసు వివరాల్లోకి వెళ్తే, మేడిపల్లి పిఎస్‌లో తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్, జగదీశ్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఫేక్ వీడియో సృష్టించి ప్రచారం చేశారని కేటీఆర్, జగదీశ్ రెడ్డి పై తీన్మార్ మల్లన్న చేసిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. అయితే, గత విచారణ సందర్భంగా పోలీసులకు, తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు జారీచేసింది. మళ్లీ ఇవాళ ఈ కేసుపై విచారణ జరుగగా, తీన్మార్ మల్లన్న తరపు న్యాయవాది కోర్టుకు హాజరు కాలేదు. దీంతో కోర్టు విచారణకు హాజరు కావడానికి తీన్మార్ మల్లన్నకు చివరి అవకాశం ఇస్తూ తదుపరి విచారణను 20వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

## సర్పంచ్ ఎన్నికలపై క్లారిటీ ఇచ్చిన మంత్రి సీతక్క

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి రాజుకుంది!
- జూలైలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి సీతక్క ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.
- కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ పంచాయతీలను కైవసం చేసుకోవడానికి సమాయత్తమవుతున్నారు.
- ఎన్నికల సంఘం కసరత్తులు చేస్తుండగా, పంచాయతీ కార్యదర్శుల సమస్యలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయా అనేది చూడాలి.
- ఈ ఎన్నికలు గ్రామీణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులు తెస్తాయో వేచి చూడాల్సిందే.



## కేటీఆర్‌కు షాక్..

- ఫార్ములా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం
- ఈ నెల 28న విచారణకు రావాలని నోటీసులో వెల్లడి
- ప్రస్తుతం యూకే, అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్
- తిరిగి వచ్చాక విచారణకు హాజరవుతానని సమాధానం



## ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త


- 3.64 శాతం డీఏ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం
- ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ
- పెంచిన డీఏ 2023 జనవరి 1 నుంచి వర్తింపు

GOVERNMENT OF TELANGANA
తెలంగాణ ప్రభుత్వము

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఊరట కల్పించింది. జనవరి 1, 2023 తేదీ నుంచి రావాల్సిన కరువు భత్యం (డీఏ) విడుదలకు సంబంధించి ప్రభుత్వం తాజాగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వులు) జారీ చేసింది. ఈ జీవోలో, డీఏను 3.64 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో వేలాది మంది ఉద్యోగులకు ఆర్థికంగా కొంత ఉపశమనం లభించనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం పట్ల తమ నిబద్ధతను చాటుకుంటుందని ఈ చర్య స్పష్టం చేస్తుంది. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న జనవరి 2023 డీఏ విడుదలకు సంబంధించిన జీవోను ప్రభుత్వం అధికారికంగా జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం.. ఉద్యోగుల మూల వేతనంపై 3.64 శాతం అదనపు కరువు భత్యం(డీఏ) లెక్కించబడుతుంది.


# సంపాదకీయం

## రాజ్యాంగం కంటే వెనకబడినవారు ఏం విప్లవకారులు



మావోయిస్టుల శాంతి చర్చల ప్రకటనలో రెండుసార్లు రాజ్యాంగ విలువల ప్రస్తావన రావటాన్ని ఒక విశేషంగా గుర్తిస్తూ, డానీ రాసిన, పాలకులు%–%మావోయిస్టులు, మధ్య రాజ్యాంగం! అనే వ్యాసానికి (ఆంధ్రజ్యోతి%–%ఏప్రిల్ 15) కొనసాగింపుగా 'రాజ్యాంగంపై మావోయిస్ట్ అవగాహన స్పష్టమే' అంటూ మే 8న పాణి ఒక వ్యాసం రాశారు. పాణి తన వ్యాసంలో, "పౌర హక్కులు, చట్టబద్ధ పాలన, ఆదేశిక సూత్రాలు అనేవి రాజ్యాంగంలో భాగం కావటం చారిత్రకంగా ప్రగతిశీలమైన విషయం. ...పీడిత సమూహాల రక్షణలో ఎంతో కొంత సానుకూల పాత్ర పోషిస్తుంది. ...అయినప్పటికీ సానుకూల అంశాలు వాటంతటవి అమలు కావటం లేదు. ఈ సానుకూల అంశాలను ప్రభుత్వాలు బాహటంగా ఉల్లంఘిస్తున్నాయి. దీనికి తోడు సామాజిక వివక్షల వల్ల కూడా రాజ్యాంగం అమలులోకి రావడం లేదు," అంటున్నారు. నిజమే. మొదటి రెండు పారిశ్రామిక తీర్మాన విధానాలు తప్ప ఆ తరువాత వచ్చినవన్నీ రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నమైనవే. అలాగే పాణి అన్నట్లు అనేక సానుకూల అంశాలు అమల్లోకి రావడం లేదనేదీ వాస్తవమే. అప్పుడు ఏం చేయాలి? సానుకూల అంశాలు అమల్లోకి రావడానికి పోరాటాలు చేయాలి. ఇక్కడ సమస్య పోరాటాల గురించి కాదు, ఆ పోరాటాల కోసం మావోయిస్టులు ఎంచుకున్న సాయుధ పంథా గురించి. దీన్ని ఆయన గుర్తించడం లేదు. అలాగే విప్లవం రాజ్యాంగ పరిధిలో లేని విషయం అంటూనే రాజ్యాంగ పరిధిలో శాంతి చర్చలు జరగాలంటున్నారు. మరి విప్లవం అనేది ఒక్క మావోయిస్టు పార్టీకి మాత్రమే లక్ష్యంగా ఉందా? ఇతర ఎమ్ఎల్ పార్టీలకు గాని కమ్యూనిస్టు పార్టీలకు గాని లక్ష్యంగా లేదా? అంటే ఉంది. అటువంటప్పుడు వారికి లేని రాజ్యాంగపరమైన సమస్య కేవలం మావోయిస్టు పార్టీ వారికి ఎందుకు కలుగుతుంది? ఇది కదా మౌలిక ప్రశ్న. రాజ్యాంగంలో సానుకూల అంశాలు ఉన్నాయనే అవగాహన మావోయిస్ట్ ఉద్యమానికి మొదటి నుండి ఉన్నట్లు, అందుకోసం పోరాటం చేస్తున్నట్లు పాణి చెప్పుకొస్తున్నారు. మరి అలాంటి వైఖరి ఉన్నవాళ్లు ఈ రాజ్యాంగాన్ని కూల్చేస్తామని ఎందుకంటారు? మరొక దగ్గర రాజ్యాంగంలోని సమానత్వ భావనకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న అభివృద్ధి విధానాల వల్ల దోపిడీ, పీడనలు పెరుగుతున్నాయని పాణి అంటారు. అటువంటప్పుడు రాజ్యాంగం విప్లవకరమైనదని చెబుతున్నట్లే కదా! కానీ మావోయిస్టుల సమర్థన కోసం మరలా ఇలా దోపిడీ, పీడనలు పెరగటానికి రాజ్యాంగంలోనే అవకాశాలు ఉన్నాయని, అలాంటి సమస్యల వల్లనే విప్లవోద్యమం పుట్టుకొచ్చిందని చెప్పటం ఎలా సరైనది అవుతుంది? నిజంగా నక్సల్బరీ ఉద్యమం భూ సమస్య కేంద్రంగా మొదలైందన్నది అందరికీ తెలిసిందే. భూ సమస్య అనేది పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థ తాలూకు అవశేషం. నిజంగా పెట్టుబడిదారీ పూర్వ వ్యవస్థ అయిన భూస్వామ్యం రద్దు లక్ష్యంగా వ్యవసాయక విప్లవం ఇరుసుగా భావించే వారికి ఈ బూర్జువా రాజ్యాంగం అడ్డు కాదు. మావోయిస్టు పార్టీయే కాదు అన్ని కమ్యూనిస్టు పార్టీలు రాజ్యాంగాన్ని బూర్జువా రాజ్యాంగంగానే గుర్తిస్తున్నాయి. బూర్జువా రాజ్యాంగం పెట్టుబడిదారుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తుంది అనే దానిలో ఎవరికీ సందేహం లేదు. అందుకనే కమ్యూనిస్టులు మొదట్లో ఈ రాజ్యాంగాన్ని కూల్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజ్యాంగం పట్ల మొదటినుంచీ కమ్యూనిస్టులకు వ్యతిరేకత ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అయినప్పటికీ కమ్యూనిస్టు పార్టీల వైఖరిలో ప్రస్తుత కాలంలో మార్పులు చూస్తున్నాం. అందువల్లనే వారు రాజ్యాంగ పరిరక్షణ అనే పిలుపులను ఇస్తున్నారు. కానీ మావోయిస్టులు ఇలాంటి పిలుపును ఇచ్చిన సందర్భం కానీ, దానికోసం వారి కార్యచరణను కానీ మనం చూడం. కానీ ఇలాంటి వైఖరి వారు కలిగి ఉన్నట్లు, పోరాటం చేస్తున్నట్లు పాణి చెప్పుకొస్తున్నారు. మావోయిస్ట్‌లు తాము ఎంచుకున్న సాయుధ పోరాటాన్ని మైదాన ప్రాంతాలలో ఉండి చేసే వీలులేని కారణంగానే గిరిజన ప్రాంతాలను ఆశ్రయించాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు. పాణి దీనికి సమర్థనగా 'నూతన ప్రజాస్వామిక విప్లవమంటే భూములు పంచడమే కాదు. అర్ధ భూస్వామ్యానికి, కార్పొరేట్ పెట్టుబడిదారీ విధానానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగే విస్తృత పోరాటం' అనే వ్యాఖ్యానాన్ని జోడిస్తున్నాడు. మరి అన్ని ఎమ్ఎల్ పార్టీలూ ఇదే లక్ష్యాన్ని కలిగి ఉన్నాయి కదా. మరి మావోయిస్టులకు ఎదురైన సమస్యలు వారికి ఎందుకు కలగటం లేదు. అంటే వారు ఏమీ పోరాటాలు చేయటం లేదనా? కేవలం మావోయిస్టులే చేస్తున్నారనా? నిజంగా కార్పొరేట్ హిందుత్వ ఫాసిజంకు వ్యతిరేకంగా మావోయిస్టులు పోరాటం చేస్తున్నట్టయితే వారు బలంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ ఓడిపోవాలి కదా? అలా ఎందుకు జరగటం లేదు? వెనుకబాటు, ఆటవిక జీవనం కలిగిన గిరిజనులు చేస్తున్న పోరాటాన్ని వర్గ పోరాటంగా మార్క్స్ అసలు ఎక్కడైనా చెప్పాడా? అంటే గిరిజనులు ఎల్లాకాలం ఆటవిక జీవనంలోనే ఉండిపోవటాన్ని విప్లవంగా చెప్పాడా? అలా ఉండిపోవటమే సోషలిస్టు విప్లవ లక్షణం అవుతుందా? అలాగే అడవుల పరిరక్షణ, అక్కడున్న వనరుల సంరక్షణ కేవలం అమాయక గిరిజనుల బాధ్యత అవుతుందా? ఇందుకోసం సాయుధపంథా ఎంచుకోవటం సరైనదేనా? వాస్తవానికి 1850లోనే ఇంటర్నేషనల్ కమ్యూనిస్టు లీగ్ 21 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు ఉండాలని, మంచి అభ్యర్థులను ఎన్నికల్లో నిలపాలని డిమాండ్ చేసింది. ఏ మాత్రం గెలవని చోట కూడా కమ్యూనిస్టు లీగ్ తన అభ్యర్థులు నిలపాలని మార్క్స్ చెప్పాడు. కమ్యూనిస్టు ఉద్యమ మూలకర్తలు ఇలా చెబుతున్నప్పటికీ దానికి భిన్నంగా సాయుధ పంథా ఆధారంగా ముందుకు సాగిపోవాలని పాణి సూచిస్తున్నారు. రాచరిక కాలం నాటి సాయుధ పోరాటపంథా పోయి ఎన్నికల్లో పాల్గొనే విధానం అమల్లోకి వచ్చి 175 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంకా అదే పాత పంథా కొనసాగాలని పిలుపు ఇవ్వడంలో విప్లవ లక్షణం ఉన్నదా? పాణి తన వ్యాసంలో అనేక చోట్ల విప్లవం, విప్లవోద్యమం అనే పదాలు వాడారు. నిజంగా మావోయిస్టులు ఏ రకంగా విప్లవకారులో, వారి కార్యక్రమంలోనూ కార్యాచరణలోనూ ఉన్న విప్లవ లక్ష్యాలు ఏమిటో వివరించగలరా? భూములు పంచటం అనే ఒక మాట తప్పించి మిగతా ఏ విషయాలలో వారు విప్లవకారులు? నిజానికి అన్ని కమ్యూనిస్టు పార్టీలలో వారి కార్యక్రమాన్ని చూసినా, వారి కార్యాచరణ చూసినా విప్లవ లక్షణాలు ఏమీ కానరావు. వారి కంటే కూడా ఈ బూర్జువా రాజ్యాంగమే విప్లవకరంగా ఉంది. అందుకనేగా మార్క్సిస్ట్ మేధావి ప్రభాత్ పట్నాయక్ 1950 రాజ్యాంగం అమలుతో భారతదేశంలో దీర్ఘకాలిక విప్లవం ప్రారంభమైందని అంటున్నాడు. దీన్ని గుర్తించడంలో మొదటి నుంచీ కమ్యూనిస్టులు విఫలమే! అందువల్లనే ఈ రాజ్యాంగం కంటే కూడా 75 ఏళ్లు వెనుకబడి?పోయారు. ఇలాంటి వాళ్లు విప్లవకారులు ఎలా అవుతారో మరి.

# విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ



ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమూ? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిఖ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిఖ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిఖ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిఖ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%–% దేశంలోనే అత్యుత్తమమైనవారు%–% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిఖ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి. ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు. పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను అన్వేషించే ఈ ప్రాథమిక చర్చ మహమూదాబాద్ కేసులో ప్రశ్నను తప్పించుకోవడానికి ప్రయత్నించకూడదు. ఇంతకూ ఆ ప్రశ్నను బిఖ్‌చందాని పరిగణనలోకి తీసుకోనేలేదు. అధ్యాపకుల లేదా విద్యార్థుల ప్రతి సోషల్ మీడియా పోస్ట్‌కు లేదా వారు రాసిన ఒక పరిశోధనా వ్యాసానికి విశ్వవిద్యాలయం బాధ్యత వహించాలని ఎవరూ అడగడం లేదు. ఇదీ అసలు ప్రశ్న: ఒక విశ్వవిద్యాలయం తన విద్యా కుటుంబంలోని ఒక సభ్యుడు రాజకీయ కారణాలతో వేధింపులకు గురవుతున్నప్పుడు అతడికి బాసటగా ఉండాలా? వివాదం మొదలయినా మొదలవక ముందే అతడిని అతడి కర్మకు వదిలేయాలా? అతడికి న్యాయపరమైన మద్దతు ఇవ్వక పోయినప్పటికీ నైతిక మద్దతు అయినా ఇవ్వకూడదా? కనీసం మౌనంగా ఉండిపోకూడదా? శోచనీయమైన విషయమేమిటంటే సరిగ్గా ఈ విషయంలోనే అశోక వర్సిటీ ప్రతిస్పందన అసంతృప్తికరంగా ఉన్నది. ఆ సంస్థ తాను ప్రవర్తించిన తీరుకు భిన్నంగా వ్యవహరించి వుంటే బాగుండేదనిపిస్తుంది. మహమూదాబాద్ అరెస్ట్‌కు 'అశోక' ప్రథమ ప్రతిస్పందన, ఆ ప్రొఫెసర్ సోషల్ మీడియా పోస్ట్ సైనిక దళాలకు వ్యతిరేకంగా ఉన్నదనే డొంకతిరుగుడు వాదనను సమ్మతించిన విధంగా ఉన్నది. అరెస్ట్ అయిన అనంతరం మీడియా, ప్రభుత్వం మాదిరిగానే విశ్వవిద్యాలయమూ అతడు తప్పు చేసినట్టుగానే భావించినట్టు ఉన్నది. బిఖ్‌చందాని లేఖ మరో విధంగా భావించేందుకు ఆస్కారమివ్వడం లేదు. మహమూదాబాద్ తన రాజకీయ ఎజెండాకు 'అశోక'ను ఉపయోగించుకున్నాడనేది విశ్వవిద్యాలయ నిర్వాహకులు ఆక్షేపిస్తున్నారు. ఇందులో నిజం లేకపోలేదు. ఈ దృష్ట్యా తమ విద్యాకుటుంబంలోని బాధ్యతాయుత వ్యక్తి ఎవరైనా తన రాజకీయ చర్యలతో విశ్వవిద్యాలయానికి ఇబ్బందులు కలిగించకుండా ఉండేలా ఒక నిర్దుష్టమైన విధానాన్ని రూపొందించుకోవాలి. భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన అధ్యాపకులతో వ్యవహరించే విషయంలో 'అశోక' ప్రతిస్పందన ఉదార దృక్పథంతో లేదనే విమర్శలు రావడం మహమూదాబాద్ విషయంలోనే మొదటిసారికాదు. అలాంటి ప్రతి సందర్భంలోనూ విశ్వవిద్యాలయం ఔదార్యరహితంగా, అసహిష్ణుతతో వ్యవహరించేందుకే మొగ్గుచూపినట్టుగా కనిపిస్తుంది. బిఖ్‌చందాని లేఖను విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుల నుంచి దాని విస్తృత విద్యా కుటుంబానికి సందేశంగా భావిస్తే అది ఒక అంతిమ హెచ్చరికను సూచిస్తున్నట్టు స్పష్టమవుతుంది. ఆ హెచ్చరిక తీవ్రంగా, స్ఫుటంగా, భీతిగొల్పే విధంగా ఉన్నది. అశోక వర్సిటీ నిర్వాహకులు ఎటువంటి ప్రతిబంధకాలలో పనిచేస్తున్నారో మనకు తెలియదు. ఉదారవాద భావాలు, విశాల దృక్పథాన్ని పెంపొందించేందుకు అంకితమైన ఒక విశ్వవిద్యాలయం అప్రజాస్వామిక, సంకుచిత పాలనా వ్యవస్థలో పనిచేయడమనేది దాని ఆశయాలు, లక్ష్యాల రీత్యా ఒక అసంగత విషయం. తమకు ఇబ్బందులు కలిగించే రాజకీయ చర్యలను ఇంకెంత మాత్రం సహించకూడదనే అభిప్రాయానికి అశోక వ్యవస్థాపకులు వచ్చి ఉండవచ్చు. అసలు వర్సిటీ మనుగడకు, తమ వ్యాపార ప్రయోజనాలకు ఆపద వాటిల్లకుండా తమ స్వప్నాన్ని వారు సమర్థించుకోలేరు.

ఇది అర్థం చేసుకోదగిన విషయమే. అయితే వారు తమ పరిస్థితిని నైతిక సూత్రాలు, నైతిక పరిగణనలను నొక్కి చెప్పే భాషలో వ్యక్తీకరించవలసిన అవసరం లేదు. మీరు సమర్థించలేని బాధితుడిని అపరాధానికి పాల్పడిన వాడుగా భావించకూడదు. ఉదారవాద విద్యా విలువల సంక్షోభానికి సంబంధించిన ఈ చర్చ అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు నిర్వాహకులకే పరిమితమవకుండా అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థినీ విద్యార్థులతో కూడిన విస్తృత అశోక విద్యా కుటుంబానికి విస్తరించాలి. మరి ఆ ఉన్నత విద్యా ధామంలో ఉదారవాద విద్యను కాపాడుకోవడంలో వారందరికీ విధిగా సంబంధముండి తీరాలి. ఈ దేశంలో ఉదారవాద విద్య నిజమైన విషాదం అశోక విశ్వవిద్యాలయంలో సంభవించింది మాత్రమే కాదు. సమున్నత విద్యా బోధన, పరిశోధనకు పేరు పొందిన జేఎన్‌యూ, డీయూ, హెచ్‌సీయూ, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ మొదలైన వాటిని చెడగొట్టిన తీరుతెన్నులు కూడా ఆ విషాదకథలోకే వస్తాయి. విద్యార్థుల, అధ్యాపకుల పౌర ధర్మ క్రియాశీలతను ఉన్నతశ్రేణి విద్యా సంస్థలు, సంపద్వంతులు అయిన వాటి దాతలు సమర్థించరు. ప్రజలే ఆ చైతన్యశీల క్రియాశీలతను సమర్థించాలి, కాపాడుకోవాలి. ఇది చెప్పేందుకు మనకు ఒక చాట్ బాట్ అవసరం లేదు.

# విజయమూ వివాదమూ




'మేరాజూతా హై జపానీ, యే పత్లూన్ ఇంగ్లీస్తానీ, సిర్ పే లాల్ టోపీ రూసీ ఫిర్ బీ దిల్ హై హిందుస్తానీ' – బాలీవుడ్ సినిమా 'శ్రీ 420'లోని ఈ పాటలో జాతీయతా భావం ఉట్టిపడుతుంది. ఇటీవల గల్ఫ్ పర్యటనకు వచ్చిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ఆబుధాబిలో తనను సన్మానించిన ప్రవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆ పాట చరణాలను ఉటంకించడంలో ఆశ్చర్యమేముంది? 67 సంవత్సరాల క్రితం రాజ్‌కపూర్ నిర్మించి, నటించిన 'శ్రీ 420'లోని ఆ అజరామర పాటను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రస్తావించడాన్ని బట్టి, అది ఇప్పటికీ భారతీయుల హృదయాలలో ఎంతగా నిలిచిపోయిందో అర్థం చేసుకోవచ్చు. జాతీయ అభిమానాన్ని, సామాజిక ధర్మాన్ని ప్రబోధించే సినిమాలకు సహజంగానే ఆదరణ లభించడం కద్దు. ఉపకార్, సత్యం శివం సుందరం, బార్డర్ మొదలైన బాలీవుడ్ సినిమాలకు ప్రేక్షకాదరణతో పాటు ఆర్థిక విజయం కూడా లభించింది. ఇటీవలి దశాబ్దాలలో పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదం నేపథ్యంగా నిర్మించిన సందేశాత్మక సినిమాలూ విజయవంతమయ్యాయి. కశ్మీర్ లోయలో ఉగ్రవాద ఆరంభ దశలో విడుదలయిన 'కర్మ' (1986)కు ప్రజలు నీరాజనం పట్టారు. ఉగ్రవాదం ఊపు మీద ఉండగా ఒక ఇంజనీర్ అపహరణ ఉదంతంపై నిర్మించిన '?రోజా' (1992)నూ విశేషంగా ఆదరించారు. కర్మ, రోజా సినిమాల వీడియో క్యాసెట్లను గల్ఫ్ దేశాలలో బ్లాకులో విక్రయించి సంపాదించిన వారు ఉన్నారు! అదే విధంగా, ఫనా (2006) కూడ బాక్సాఫీసును బద్దలు కొట్టింది. ఉగ్రవాదుల అణిచివేత క్రమంలో భద్రతా బలగాల కారణంగా సర్వం కోల్పోయిన ఒక సామాన్య కుటుంబ గాథ ఇతివృత్తంగా, హృతిక్ రోషన్ నటించిన 'మిషన్ కశ్మీర్' (2000) కూడా జయకేతనం ఎగురవేసింది. మరి, కశ్మీర్ లోయలో ఉగ్రవాదంపై నిర్మించిన వివిధ సినిమాల విషయంలో లేని వివాదం ఇప్పుడు 'కశ్మీర్ ఫైల్స్'పై ఎందుకు తలెత్తుతోంది? ఒక్క పాకిస్థానీ ఇస్లామిక్ సంకుచితవాదులే కాకుండ, ప్రత్యామ్నాయ సైద్ధాంతిక దృక్పథాలు గల భారత రాజకీయ, మేధావి వర్గాలు కూడ ఉగ్రవాద మద్దతుదారులని భాష్యం చెప్పేందుకు 'కశ్మీర్ ఫైల్స్' ప్రయత్నించింది. ఇదే, ఆ సినిమాపై వివాదాల వెల్లువకు కారణం. రాజకీయ పక్షాల విమర్శలు ఎలా ఉన్నా 'కశ్మీర్ ఫైల్స్' ఒక ప్రచార ఎత్తుగడ అని అత్యున్నత నిఘా సంస్థ 'రా' అధిపతిగా సుదీర్ఘ కాలం పని చేసి కశ్మీర్‌లో ఉగ్రవాదం అణచివేయడంలో కీలక పాత్ర వహించిన ఎ.యస్.దులాత్ వ్యాఖ్య ఈ సందర్భంగా గమనార్హమైనది. సామాజిక మాధ్యమాలు కీలకపాత్ర వహిస్తున్న ప్రస్తుత తరుణంలో భారతీయ జనతా పార్టీ తన వాదనతో ప్రత్యర్థులకు అందనంత దూరంలో అగ్రగామిగా ఉంది. తమ రాజకీయ పన్నాగంలో భాగంగా వాస్తవ గాయాలకు వక్రభాష్యం చెబుతూ ఇప్పటికే సాంస్కృతిక దాడులు చేస్తున్న ఆ పార్టీ ఇక సినిమా మాధ్యమం ద్వారా భావోద్వేగ రాజకీయాలు చేస్తే తట్టుకోవడం కష్టమని ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. ఏ సినిమానైనా వివాదస్పదం చేసి రచ్చకీడ్చితె ప్రాచుర్యం పొందుతుంది. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'కశ్మీర్ ఫైల్స్'ను ప్రశంసించడాన్ని వివిధ వర్గాలు విమర్శిన్నాయి. అయితే దేశంలోనూ, విదేశాలలోనూ ఆ సినిమాపై విశేష ఆసక్తి వ్యక్తమవుతోంది. అమెరికా మొదలు ఆఫ్రికా వరకు 'కశ్మీర్ ఫైల్స్' జోరుగా ఆడుతున్నా దుబాయి సహా గల్ఫ్ దేశాలలో మాత్రం ఈ సినిమాను ప్రదర్శించడం లేదు. న్యూజీలాండ్‌లో అనుమతి లేకపోగా ఆస్ట్రేలియాలోని చిన్న పట్టణాలలో కూడ దీనికి డిమాండ్ పెరుగుతుంది. తొమ్మిది దేశాలలో 100 సినిమా హాళ్ళలో మొదలయిన ఈ సినిమా ఇప్పుడు 25 దేశాలలో 350కు పైగా హాళ్ళలో ప్రదర్శితమవుతోంది. సినీ వర్గాల అంచనా ప్రకారం, 10 కోట్ల రూపాయలకు మించని వ్యయంతో, మామూలు నటులతో నిర్మితమైన 'కశ్మీర్ ఫైల్స్' రూ. 300 కోట్లతో నిర్మించిన 'రాధేశ్యాం'ను బాక్సాఫీస్ వద్ద వెనక్కి నెట్టింది. ఇక సినిమా విషయానికి వస్తే, కశ్మీర్ పండితుల విషాదాలు ఇతివృత్తంగా ఈ సినిమాను నిర్మించారు. కశ్మీర్ బిడ్డలుగా అక్కడి ముస్లింలకు ఎంత హక్కు ఉందో, పండితులకు కూడ అంతే హక్కు ఉంది. వారు కూడ అసలు సిసలు భూమిపుత్రులు. లోయలో ఒక్క పండితులనే కాదు ఉగ్రవాదులను వ్యతిరేకించిన ముస్లింలను సైతం పెద్ద సంఖ్యలో హతమార్చారనేది ఎవరూ విస్మరించలేని, విస్మరించరాని సత్యం. కశ్మీర్ లోయ నుంచి భయంతో ఇతర ప్రాంతాలకు శరణార్థులుగా వెళ్ళిన వారిలో అత్యధికులు కశ్మీరీ పండితులనేది కూడ వాస్తవం. సినిమాలో పుష్కర్‌నాథ్ పండిత్‌గా నటించిన అనుపమ్ ఖేర్ స్వయాన కశ్మీరీ పండితుడు కాగా ఆయన భార్య కాజోల్ బిజెపి లోక్‌సభ సభ్యురాలు. కుల, మత, ప్రాంతీయ సంకుచితత్వాలకు దూరంగా భారతీయులుగా కలిసిమెలిసి ఉంటూ పురోగతి సాధించాలని దుబాయిలో తనను సన్మానించిన తెలుగు ప్రవాసులకు జస్టిస్ రమణ చేసిన హితబోధనను మనసా వాచా కర్మణా పాటించడం స్వదేశంలోనూ, విశాల ప్రపంచంలోనూ ప్రతి భారతీయుని విధ్యుక్త ధర్మం. అందుకు సత్య నిష్ఠ, సహన భావం ఎంతైనా అవసరం, మరి 'కశ్మీర్ ఫైల్స్' ఆ సుగుణాలకు ప్రేరణగా ఉన్నదా? కళ, వాస్తవ జీవితం ఇప్పుడు మన ముందుంచుతున్న ప్రశ్న అది

## జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచుతూ, మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలి.



ఏటూరునాగారం(ములుగు) జూన్13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచుతూ, మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో యు ఎస్ టి, నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో జీవంతరావుపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన కుటుంబాలకు 25 తెప్పలు చేపలు పట్టే వలలు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూజీవంతరావుపల్లి గ్రామంలో అధికంగా ఉన్న మత్యకారులకు నిర్మాణ్ సంస్థ వారు తెప్పలు , వలలు అందించడం చాలా అభినందిందనీయం అని నిర్మాణ్ సంస్థ వారికి అభినందించారు. జీవంతరావు పల్లి గ్రామాన్ని ప్రభుత్వ పథకాల అమలులో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎన్నుకుని ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ములుగు మున్సిపాలిటీ లో కలవడం గ్రామానికి డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ తో అభివృధి జరుగుతుందని గ్రామాన్ని మోడల్ గ్రామంగా నిర్మించుకుని అందరూ ఉపాధి అవకాశాలువినియోగించుకోవాలని అశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మాట్లాడుతూ తమ గ్రామానికి కావలసిన ప్రతి పథకాన్ని అమలు చేయిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి వర్యులు సీతక్కకి మా గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్ననని సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పిఏ సి ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగతో మెరుగైన సంపూర్ణ ఆరోగ్యం.

- ప్రతి ఒక్కరు యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) జూన్13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రతిరోజు ఉదయం యోగాసనాలు చేయడం వల్ల మెరుగైన సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహిస్తున్న దశాబ్దపు ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్, ఇతర కార్యాలయ సిబ్బందికి జిల్లా ఆయుష్ శాఖ అధ్వర్యంలో యోగ శిక్షకుల చే శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి యోగ శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రజలందరూ, అధికారులందరూ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తమ ఆరోగ్యం కోసం కూడా తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతిరోజు యోగ చేయడం వలన బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు. యోగ చేయడం వలన మానసిక ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు. అధికారులను ప్రతిరోజు యోగా చేసి పని ఒత్తిడిని తగ్గించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంనకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఆరోగ్యానికి సంబంధించిన మెలుకువలు తెలుసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోగ ఇన్స్టక్టర్ శ్రీ గురు శివ కృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్ లు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం.



సంగారెడ్డి జూన్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి పటం పోతిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. లిముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్లిపాల్గొని చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. జిల్లాలో పాఠశాలలు తెలిసిన రోజే విద్యార్థులు రావలసిన కార్యక్రమాన్ని తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు ప్రోత్సహించి పంపించాలని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. చిన్న వయసు నుంచి అక్షరాలు నేర్చుకోవడం పాఠ్యపుస్తకాలు చదవడం ఆటలాడుకోవడం విద్యార్థులకు దినచర్యగా తల్లిదండ్రులను కూడా నేర్పించాలని, అలాగే పాఠశాలలో మాత్రం ఉపాధ్యాయులు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయించి ప్రతిరోజు పాఠశాలకు రావాలని సెలవు దినాల్లో కూడా రాయడం చదవడం నేర్చుకోవాలని తెలిపారు. ప్రతిరోజు పాఠశాలలో పెట్టినటువంటి అక్షరాలను దిద్దితే క్రమం తప్పకుండా చిన్న వయసులోనే మేదస్సు పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, సీఎం వెంకటేశం, ఎంఈఓ విద్యాసాగర్ పాల్గొన్నారు మరియు ఉపాధ్యాయులు.

## ఓసీలకు ఉత్తమ శాఖలు..!

- బీసీలకు ఉత్తుత్తి శాఖలు..!!
- 17 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 7 మంత్రి పదవులు
- 86 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 8 మంత్రి పదవులా..!
- ఇదెక్కడి సామాజిక న్యాయం
- బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా 3 అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్, 13 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర మంత్రివర్గంలో ఓసీలకు ఉత్తమ శాఖలను కేటాయించి..బీసీలకు ఉత్తుత్తి శాఖలను కేటాయించడం దేనికి నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం పాటిస్తామని చెప్పిన రాహుల్ గాంధీ మాటలకు విలువ లేదా? అని ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఘాటుగా ప్రశ్నించారు. రాష్ట్ర జనాభాలో 17 శాతం ఉన్న అగ్రవర్ణాలకు అత్యంత కీలకమైన..బడ్జెట్ ఉన్న 7 మంత్రి పదవులను కేటాయించి..86 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యత లేని..బడ్జెట్ లేని 8 మంత్రి పదవులను కేటాయించడం ఇదెక్కడి సామాజిక న్యాయమంటూ నిలదీశారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అందుకనుగుణంగా రాష్ట్రంలో కులగణన చేపట్టి..రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ..చట్టాన్ని చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం సామాజిక న్యాయం పాటించడం లేదని విమర్శించారు. మిగిలి ఉన్న మిగతా 3 మంత్రి పదవులను బీసీలకు కేటాయించాలని, అదేవిధంగా మంత్రివర్గంలో మార్పులు చేసి ప్రాధాన్యత కలిగిన పదవులను బీసీలకు కేటాయించాలని వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.

## మొట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం!



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 13 (తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా బడిలో చేరిన పిల్లలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు పలకలు, బలపాలు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణి చేసి ఉపాధ్యాయులందరు వారి తల్లిదండ్రుల సమక్షంలో పలకలపై తొలి అక్షరాలు రాయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. మహేష్ గారు మాట్లాడుతూ పిల్లలు మీరు నేర్చుకునే మొదటి అక్షరాలు మీరు భవిష్యత్ లో ఎదగడానికి ఉపయోగపడే ప్రగతి సోపానాలు, విద్యతో వినయం, వినయంతో జ్ఞానం, జ్ఞానంతోనే ప్రగతి, ప్రగతితో అభివృద్ధి అంటూ పిల్లలకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను ఉద్దేశించి పిల్లలను రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేవిధంగా చూడాలని, విద్యార్థులు రోజు బడికి రావడం వల్లనే వారి విద్యానైపుణ్యాలు మెరుగవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, సురేందర్, శ్రీధర్, సునితాదేవి, రమేశ్ మరియు అంగన్ వాడి టీచర్ రమాదేవి, అంగన్ వాడి ఆయమ్మ నర్మద పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మీట్ గ్రీట్ విత్ బిఆర్ఎస్ లీడర్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి,మాజీఎమ్మెల్యే గండ్ర దంపతులు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 13, (తెలంగాణ పత్రిక):అన్ని శాఖలు అయన వద్దే, ఉత్తుతి శాఖలతో మంత్రివర్గ విస్తరణ అంటూ ఏద్దేవా చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికా,బోస్టన్ నగరంలో ఏర్పాటు చేసిన మీట్ %డ% గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. మరియు వరంగల్ జడ్పీ మాజీ చైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శాఖల కేటాయింపు చేయకుండానే మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడం దేనికి నిదర్శనము. అన్ని శాఖలు అయన వద్దే పెట్టుకుని ఉత్తుతి మంత్రి వర్గ విస్తరణ చేసిన రేవంత్ రెడ్డి అంటూ ఏద్దేవా చేశారు. ప్రజలను నమ్మించినట్టే పాపం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పార్టీ మారితే మంత్రి పదవి ఇస్తానని ఆశపెట్టి మోసం చేయడం అలవాటు అయిపొయింది. ప్రజలు అమాయకులు కాబట్టి ప్రభుత్వాన్ని ఏమి చేయలేక పోయారు, రాజగోపాల్ రెడ్డి అమాయకుడు కాదు కాబట్టి వెంటనే ప్రభుత్వం పై విమర్శనస్త్రాలు సంధించాడు. అందుకే సమయం వచ్చినప్పుడు తప్పకుండా మీ యొక్క సహాయ సహకారాలు అందించి మా యొక్క విజయంలో మరియు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి: పిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస గుప్తా

- శ్రీనివాస గుప్తాను సన్మానించిన పాలకుర్తి ఆర్యవైశ్యులు



పాలకుర్తి,జూన్13(తెలంగాణ పత్రిక): ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస గుప్తాను పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా హైదరాబాదులో ఆయనను ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్ గుప్తా, జిల్లా కోశాధికారి రాపాక విజయ్, పాలకుర్తి మండల కోఆర్డినేటర్ అనంతుల వెంకటేశ్వర్లు, యువ నాయకుడు కొండా సునీల్ తదితరులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా వారితో శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ వైశ్యులు రాజకీయంగా ఎదగాలని ,వారికి తాను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే జనగామ జిల్లాను, పాలకుర్తిని సందర్శిస్తానని అన్నారు.

## రైతులు సంఘటితంగా ఉద్యమించాలి

- ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం



పాలకుర్తి,జూన్ 13(తెలంగాణ పత్రిక): తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం అందజేసిన నాయకుల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతులు సంఘటితంగా ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కి అందజేశారులి. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ 2014 నుండి 2 లక్షల వరకు రైతు పంట రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ చేసి తిరిగి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నాటినుండి పెండింగ్లో ఉన్న రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేసి 2025 26 వానాకాలం రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు. భూ సదస్సులో సదా బైనమా దరఖాస్తులు తీసుకొని ఫీల్డ్ సర్వే నిర్వహించి రైతులందరికీ పట్టా పాస్ బుక్కులు జారీ చేయాలన్నారు. పార్లమెంటులో కిట్టుబాటు ధర చట్టం కోసం రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న కేంద్రం కన్నెత్తి చూడటం లేదని ఆరోపించారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నూతన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదా పేరుతో కార్పొరేట్లకు అనుకూలంగా చట్టం తెచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ చట్టం ద్వారా రైతుల భూకామాతలను కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం జరుగుతుందని అన్నారులి. లిఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రైతు సంఘం మండల కన్వీనర్ బెల్లి సంపత్,ముస్కు ఇంద్రారెడ్డి, మాసంపల్లి నాగయ్య, కొడ గాని మల్లేష్, బెల్లి యాకన్న, గణపురం సునీల్, జి ఎల్లయ్య, పరశు రాములు, దారావతు రవి తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాస్ చార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలి ఏబీవీపీ



హుజురాబాద్ జూన్ 13 (తెలంగాణ పత్రిక): పెంచిన బస్ పాస్ ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ ప్రజా రవాణాలో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయి మళ్ళీ చార్జీలను పెంచాలని చూడటం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమే. ఫ్రీ బస్ కారణంగా సరిపడ బస్ లు లేక విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తున్నారు. విద్యార్థులకు సరిపడ బస్సులు నడపడం చేత కానీ అధికారులు బస్ పాస్ చార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధం అవుతున్నారు. ఎబివిపి గతంలో అనేకసార్లు విద్యార్థులు ఎక్కువ ప్రయాణించే దారుల్లో బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసిన ప్రభుత్వానికి కనీస చిత్తశుద్ధి లేక విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఫ్రీ బస్ హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చేయటానికే విద్యార్థుల మీద భారం మోపుతోంది అని ఎబివిపి భావిస్తుంది. ఒక వైపు బస్సులు లేక మరోవైపు విపరీతమైన చార్జీలతో విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్ళే అవకాశం తగ్గిపోతుందని. అధికారులు బస్ పాస్ ఛార్జీలు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని విద్యార్థులకు పాత బస్ పాస్ చార్జీలే నిర్ణయించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్ ఆర్యన్ నగర ఉపాధ్యక్షులు వినయ్,రాకేష్,తేజ,శేఖర్ తదితరులు పాల్గోన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన మృతులకు ఆత్మశాంతి కలగాలి

- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరం
- మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యం ప్రసాదించాలి
- మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న



జయ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 13, (తెలంగాణ పత్రిక): అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న అన్నారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోనే ఇదొక దురదృష్టకరమైన సంఘటనని, మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని, మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని, ఏకంగా విమాన ప్రమాదంలో 230 మంది ప్రయాణికులతో పాటు, ఇద్దరు పైలెట్లు,10 మంది విమాన సిబ్బంది, విమానం ఒక మెడికల్ కాలేజీ పై కూలడంతో ఎంతోమంది విద్యార్థులు క్షేత్రగాత్రులు అయ్యారని, మరికొంతమంది విద్యార్థులు మరణించారని, ఇలా ఇంతమంది ఒకే ప్రమాద దుర్ఘటనలో మరణించడం మనదేశంలో ఇదే ప్రథమమని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే భారతీయులంతా ఒక్కటై బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, క్షతగాత్రులకు సరైన వైద్యం అందే విధంగా ప్రభుత్వం సహాయం చేయాలని, ఇందుకు కారణమైన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకొని మరొకసారి ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చూడాలని, ఎన్నో ఆశలతో విమానంలో బయలుదేరిన వారు తమకు తెలియకుండానే మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని మోటే ధర్మన్న వేడుకుంటున్నట్లు తెలిపారు.

## సామూహిక అక్షరాభ్యాసం 8వ రోజు విజయవంతం



చర్ల జూన్ 13 (తెలంగాణ పత్రిక): జయశంకర్ బడిబాట 8వ రోజు కార్యక్రమంలో భాగంగా చిన్నముడిసిలేరు ఎమ్ పీ పీ ఎస్ లో సామూహిక అక్షరాభ్యాసం శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు 5 సంవత్సరాలు పైబడిన పిల్లలను 1వ తరగతిలో 15 మందిని వారి తల్లిదండ్రులు సమక్షంలో పాఠశాలలో చేర్చుకుని, వారితో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఆ పాఠశాలలో చేరిన విద్యార్థులుకు ఉచితంగా పలకలు, నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలు, అందిచడంతో బాటుగా, ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఏకరూప దుస్తులు అందజేసారు. మధ్యాహ్నం భోజనం, వారానికి మూడు గుడ్లుతో, రాగిజావ, ప్రతీ రోజు ప్రత్యేక మెనూ తో పౌష్టిక ఆహారం అందిస్తూ, మెరుగైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులుతో గుణాత్మక విద్య ను అందిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ ఎస్ రవికుమార్, ఉపాధ్యాయులు కే చంద్రకళ, పీ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ పీ ఎస్ ఎస్ చిన్నమిదిసిలే ఉపాధ్యాయులు పీ రాధ, రాంబాయి ప్రేమ్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఏఏపీసీ కమిటీ సభ్యులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొని జయప్రదం చేసారు.

## సమయానికి రాని ఎంఈఓ ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు

- ప్రైవేటు పాఠశాలలకు తొత్తుగా మారిన ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి.



సంగారెడ్డి కాంసెన్సీ,( తెలంగాణ పత్రిక )జూన్ 13: శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 10 ఆఫీస్ కు వెళ్లగా 12 అవుతున్న ఆఫీస్కు రాకుండా ఉండడంతో ఈరోజు ఖాళీ ఖర్చుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సదాశివపేట ఎంఈఓ ఎప్పుడు కూడా ప్రజాసంఘాలకు ప్రజలకు విద్యార్థులకు సమస్యలతో ఎంఈఓ కార్యాలయానికి రావడంతో ఎంఈఓ మాత్రం ఎప్పుడు కూడా ప్రజలకు విద్యార్థులకు అందుబాటులో ఉండకపోవడంతో తీవ్ర నిరాశతో తిరిగి ఇంటికి వెళుతున్నారు తప్ప తమ సమస్యలు పరిష్కారం కావడం లేదు ఒకవైపు ప్రవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దండుకొని అనుమతులు లేకుండా ఉన్నాయని ప్రచారం చేసుకుంటూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తూ చేస్తుంటే ఎంఈఓ మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేకపోవడం అర్థం ఏమిటని ప్రశ్నించారు ఇప్పటికైనా సదాశివపేటలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలను నియంతించాల్సిన బాధ్యత విద్యాధికారులపై ఉందని గుర్తు చేశారు ఇప్పటికే పట్టణంలో ప్రైవేటు విద్యాసంస్థల రాకతో ప్రభుత్వ విద్యా రంగం పూర్తిగా నిర్వీర్యం అవుతుంది ప్రభుత్వ విద్యా సంస్థలకు అనుకొని ప్రైవేటు విద్యాసంస్థలను ఏ విధంగా నెలకొల్పుతారని ఆయన ప్రశ్నించారు వెంటనే విచారణ చేసి విధుల నుంచి తొలగించాలి ప్రజనిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని ఎంఈఓ గా నియమించాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారులను కోరుతున్నాం ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు శ్రీకాంత్ ప్రశాంత్ తలుపు పాల్గొన్నారు

## ఇసుక అక్రమ దందా



తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్-13: తల్లాడ మండలాల్లో గొల్లగూడెం గ్రామంలో ఏరులో కొన్ని నెలలుగా ఇసుక అక్రమ దందా మూడు 'పూలు..ఆరు కాయలు' అన్న చందంగా సాగుతోంది. ఇసుక అక్రమ దందాను అడ్డుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టదన్నట్లు వ్యవహరిస్తున్నారు. నిత్యం ట్రాక్టర్లతో పరిసర ప్రాంతాల గ్రామాలకు అక్రమ ఇసుక తరలిస్తున్నారు సోద్యం చూస్తున్న స్థానిక సంబంధిత అధికారులు. అధికారుల కనుసన్నల్లోజరుగుతుంది అని ప్రజల్లో అనుమానం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు. పోలీస్ అధికారులు పరిశీలన చేసి స్థానిక,అక్రమ ఇసుక గురికాకుండా దృష్టి సారించాలి. గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు

## నూతన విశ్వబ్రాహ్మణ మండల కార్యవర్గం ఎన్నిక.



మల్లాపూర్ జూన్ 13 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర చారి ఆధ్వర్యంలో అధికారికంగా నూతన విశ్వబ్రాహ్మణ మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షునిగా మానాల నాగయ్య చారి, ప్రధాన కార్యదర్శిగా కుషన్ పల్లి రజనీకాంత్ చారి , కోశాధికారిగా సంకోజి చంద్రశేఖర్ చారి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ జిల్లాఉ పాధ్యక్షులు పడాల నరేష్ చారి, జిల్లాకొషాధికారి వెల్ది శ్రీకాంతాచారి, మల్లాపూర్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దొంతి సుభాష్ చారి,కోశాధికారి పిప్పోజి నర్సయ్య చారి,సభ్యులు పొలాస రాజన్నచారి, సంకోజి రాజేందర్ చారి, మండల విశ్వబ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



మల్లాపూర్ జూన్ 13 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోని బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి రాము విద్యార్థులచే అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని విద్య లభిస్తుందని, విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి సర్కారు బడిలోనే జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ప్రవీణ, కీర్తన, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ ప్రమీల మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దూరు పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం



సిరిసిల్ల టౌన్ జూన్ 13, (తెలంగాణ పత్రిక): ఎం పి హెచ్ ఎస్ పెద్దూరు పాఠశాల లో బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ ముఖ్యఅతిథిగా హాజరై సరస్వతి దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేస్తూ, సరస్వతీ దేవిని ప్రార్థిస్తూ, విద్యార్థులచే ఓనమాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థుల విద్యాభ్యాసం ప్రారంభిస్తు, వారు భవిష్యత్తులో ఉన్నతంగా చదివి మంచి విలువలు , ఉన్నత ఆశయాలతో జీవితంలో రాణించాలని ఆశీర్వదించారు. పెద్దూరు పాఠశాలలో చక్కని ఉపాధ్యాయ బృందం ఉందని, వారి యొక్క సేవలను, అద్భుతమైన జ్ఞానాన్ని గ్రామస్తులందరూ వినియోగించుకోవాలని , విద్యార్థులందరినీ స్థానిక పెద్దూరు పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులందరూ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని వారి పిల్లలచే ఓనమాలు దిద్దించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి, ఉపాధ్యాయ బృంద%శీ% గుండెల్లి రవీందర్ ,తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమ ,బైరి వాణిశ్రీ , కదర్ల కల్పన, నాగుల వీణ , నందాల శంకర్ , రాజమల్లు, రవికుమార్ , మహేష్,అంగన్వాడీ టీచర్లు , తల్లిదండ్రులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన




పెద్దపల్లి ప్రతినిధి జూన్ 13 ( తెలంగాణ పత్రిక ): మండలం లో నీ ఓదెల రైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో " ప్రకృతి వ్యవసాయం " పై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం లో పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ మడికొండ శ్రీనాథ్ పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచుకొని ప్రకృతి వ్యవసాయ చేసుకోవాలన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో వ్యవసాయ పద్ధతులూచాలా వరకు మార్పులు జరిగాయిన్నారు. పూర్వకాలం లో రైతులు సహజ సిద్ధంగా వ్యవసాయం చేసి సారవంతమైన భూములు మన తరాలకు అందించారని అని అన్నారు. ప్రస్తుతం రైతులు పెరిగిన అవగాహన రీత్యా వ్యవసాయం లో అనేక రసాయనిక ఎరువులు పురుగు మందులు గడ్డి మందులు వాడుతున్నారు. దాని వలన భూ సారం దెబ్బతిని వ్యవసాయం లో పెట్టుబడి పెరుగుతుంది అన్నారు. రైతు సోదరులు భూసార పరీక్షలు చేసుకుంటూ సహజ సిద్ధ వ్యవసాయ పద్ధతులు పాటించాలీ అని అన్నారు. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ ( ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్) పథకం లో భాగంగా నామ్సానిపల్లి గ్రామం పైలట్ గ్రామం గా ఎన్నిక అయిందని. రైతు సోదరులు రసాయన ఎరువులు పురుగుమందులు కాకుండా సహజ సిద్ధ వ్యవసాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతు చేలల్లో భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య , రైతులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

**– బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ ధ్వజం**




సిరిసిల్ల టౌన్ జూన్ 13, (తెలంగాణ పత్రిక): ఎన్నికల ముందు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్ లలో ఫీజులు నియంత్రణ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ విమర్శించారు. సిరిసిల్లలో శుక్రవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణలో కార్పొరేట్, ప్రైవేట్ స్కూలు మండల స్థాయి వరకు విస్తరించి ఇష్టా రీతిన ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పేద మధ్యతరగతి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ప్రైవేటు స్కూల్లో స్కూళ్ల యాజమాన్యాలు జలగల్లా పట్టి వారి రక్తాన్ని పీడిస్తున్నారన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ కృష్ణవేణి, విద్యానగర్ శ్రీ చైతన్య, నారాయణ స్కూల్ లలో ఒకటవ తరగతి నుండి 30 వేల నుంచి 50 వేల వరకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు కాకుండా ఆ స్కూలు ముద్రించిన పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అమ్మతో నిబంధ నలను అతిక్రమిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా తమ స్కూల్ పుస్తకాలు ఫలానా బుక్ షాప్ లో మాత్రమే దొరుకుతాయని వారితో పర్సంటేజ్ మాట్లాడుకుని తల్లిదండ్రుల నుండి రక రకాల పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సిరిసిల్లలో ఈ మూడు స్కూళ్లు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న వీటిపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదని అన్నారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులకు సామాజిక అంతరం ఏర్పడి తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ఇన్చార్జ్ ఎస్కే బాబా, మెట్టల సాయి దీపక్ , వలబోజు వెంకటరమణ, అశోక్ లు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట




పెద్దపల్లి, ప్రతినిధి 13, (తెలంగాణ పత్రిక): అంగన్వాడీ కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం 'అమ్మ మాట.అంగన్వాడీ బాట' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రెండున్నర సంవత్సరాల వయస్సు గల పిల్లలను గుర్తించడం, అంగన్వాడీ వ్యవస్థ ద్వారా నిర్వహించే కార్యక్రమాలను తెలియడంతో పాటు ప్రీ స్కూల్ విధానం ప్రాధాన్యతను వివరిస్తారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బడిబాటకు మంచి స్పందన వస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి తెలిపారు. శుక్రవారం రామగుండం ప్రాంతం లోని గోదావరిఖని 30వ వార్డులో మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను అంగన్వాడి పాఠశాలల్లో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి టీచర్లు వాడ వాడ తిరుగుతూ అవగాహన సదస్సునిర్వహించారు. అదే విధంగా ఆరు వయసు పిల్లలను అంగన్వాడిలో చేర్పించడం వలన పిల్లల్లో మొదలయ్యే ఎదుగుదల గురించి అంగన్వాడీ టీచర్లు క్షుణ్ణంగా తల్లిదండ్రులకు వివరించారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన పిల్లల్లో మానసిక ఉల్లాసం మరింతగా పెరుగుతుందని వారు తెలియజేశారు. పిల్లల పెరుగుతున్న వయసును గుర్తుంచుకొని వారికి ప్రాథమిక పాఠశాల పై అవగాహన కలిగే విధంగా అంగన్వాడి పాఠశాలలో మాత్రమే నేర్పడం జరుగుతుందని వారు తెలియజేశారు. పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అమ్మ మాట అంగన్వాడి బడిబాట అంటూ వారు గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులు వినియోహించుకోవాలని తెలియచేసారు.

అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలకు ఎగ్ బిర్యాని వండి పెట్టడం జరిగిందన్నారు. అమ్మ మాట అంగన్వాడీ బడి బాట కార్యక్రమములో అంగన్వాడీ టీచర్ తిరుమల ఆర్ పీ స్వప్న ఆయా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల పుస్తకాలు, యూనిఫాంల దోపిడీని అరికట్టండి

- **అధిక ధరలను వసూళ్లు చేస్తున్న బుక్ స్టాల్స్ పై చర్యలు చేపట్టాలి**
- **జీఎస్టీ బిల్లులు ఇవ్వని ఆ బుక్ స్టాల్స్ పై కమర్షియల్ అధికారులు దృష్టి సారించాలి**
- **పేరులోనే మెడికల్ షాప్. అమ్మేది మాత్రం నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు.**
- **ఔషధ నియంత్రణ అధికారుల రా.. ఇటు చూడరా**
- **సామాజిక కార్యకర్త,న్యాయవాది కర్నె రవి**



పినపాక,, జూన్ 13(తెలంగాణ పత్రిక): విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రతి సంవత్సరం లాగానే సబ్ డివిజన్ లో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యా లు పుస్తకాలు, ఫీజులు, యూని ఫాంల పేరుతో తల్లిదండ్రులను అడ్డంగా దోపిడీ చేస్తున్నారని, వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి గుంజుతున్నారని, సామాజిక కార్యకర్త,న్యాయవాది కర్నె రవి అందోళన వ్యక్తం చేశారు. పుస్తకాలు, యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూలేని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కొందరు బుక్ స్టాల్స్ యజమానులతో కుమ్మక్కై దోపిడీ చేస్తున్నారని, వీరిపై తక్షణమే చర్యలు చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ఆయన మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ.. పట్టణంలో ఔషధ దుకాణం పేరుతో లైసెన్స్ పొందిన ఆ యజమానులు ఔషధాలను విక్రయిస్తూనే, మరోవైపు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు విక్రయిస్తున్నారని, మండిపడ్డారు ఔషధ దుకాణంలో పాఠ్యపుస్తకాలను ఎలా విక్రయిస్తారో ఔషధ నియంత్రణ అధికారులు సమాధానం చెప్పాలనినిలదీశారు ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ.3వేల నుంచి రూ.4వేలు వరకు పుస్తకాల కోసం, యూనిఫాంకు రూ.5 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారని, తీరా తల్లిదండ్రులు బిల్ అడిగితే కాలి పేపర్ పై రాసి ఇస్తూ ఏజెన్సీ ప్రజలను నిలువునా దోసుకుంటు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎస్టీ బిల్లును మాత్రం ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతి దుకాణ యజమాని జిఎస్టి బిల్లుతో వ్యాపారం చేస్తూ జీరో దందాకుతెర లేపుతున్నారని, దీనిపై తక్షణమే కమర్షియల్ టాక్స్ అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని, బుక్ స్టాల్ యజమానుల ధన దహార్తినికి తహసిల్దార్ స్పందించి అడ్డు కట్ట వేయాలని ఆయన కోరారు. విద్యార్థుల తల్లి తండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకోని ప్రై వేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని, వీరిపై జిల్లా విద్యాశాఖ అధికారి, కమర్షియల్ టాక్స్ ఉన్నత అధికారులకు, ఆదాయపన్ను శాఖ అధికారుల కు,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతామని రవి పేర్కొన్నారు. అలాగే పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న ఔషధ దుకాణం లైసెన్స్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు అతిక్రమించిన దుకాణాలపై చర్యలు చేపట్టాలని కోరారు. మరి వైపు నిబంధనలు పాటించకుండా వ్యాపారాలుచేస్తూవినియోగదారులకు జీఎస్టీ బిల్లులను ఇచ్చేందుకు నిరాకరిస్తున్న దుకాణాలపై బుక్ స్టాల్స్ పై కమర్షియల్ అధికారులు దృష్టి సారించాలని లేనిచో ఆ శాఖ ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని రవి పేర్కొన్నారు.

# రక్తదాన చైతన్య యుద్ధంలో లేని సైతం

**– కన్నె రాజు (పోలీస్ కానిస్టేబుల్)**




వరంగల్ (ములుగు) జూన్ 13 (తెలంగాణ పత్రిక): రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై యువతకు అవగాహన కల్పిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్ రిజర్వు ఏ.ఆర్ 2009 బ్యాచ్ (వరంగల్ సిటీ గార్డ్)లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) 2005వ సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో తేదీ. 28/08/2005 రోజున ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడొద్దు. ఎవరు కూడా రక్తం దొరకకుండా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ" నేను ఈ రక్తదాన చైతన్య కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. 2005 సంవత్సరం నుండి నేను ఇప్పటి వరకు 37సార్లు (ఓ పాజిటివ్) రక్తదానం చేయడం జరిగింది. 2005 సంవత్సరం నుండి యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా నేను 5 రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా) రాష్ట్రాలలో (వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా) 1,00,000 మందికి పైగా యువత కు రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా వివిధ అత్యవసర సమయంలో ఉన్నవారికి 18,154 మందికి రక్తదాతల సహకారంతో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగింది. అత్యవసరం లో ఉన్న వారికోసం మరియు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 71 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరోన (కోవిడ్ - 19) అత్యవసర సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగింది. ఈ జూన్ 14, వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తయిన యువతి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా ఉండాలని కోరుచున్నాను. ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్నవారు, స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునేవారు వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) 9490115105 సెల్ ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు. అదేవిధంగా ఈ సందర్భంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, వరంగల్ పోలీస్ శాఖకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,13): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు సామూహిక అక్షరాబ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా పిల్లలకు పలక లను ఇచ్చి అక్షరాలు రాయించి సరస్వతి దేవి అనుగ్రహం మీపై ఎల్లప్పుడు ఉండాలని ఉన్నత చదువులు చదవాలని పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జి. గురుదేవ్, ఉపాధ్యాయులు వి. రాజశేఖర్, అంగన్వాడీ టీచర్ భారతి,తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రిని కలిసిన పంబళ్ళ దుర్గ ప్రసాద్.



సంగారెడ్డి జూన్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బోకే తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు తంబళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఎస్సీ కోటలో వివేక్ వెంకటస్వామి గారికి కార్మిక శాఖ పదవి దక్కడం సంతోషకరంగా ఉందని తెలపడం జరిగినది. ఆయన మంచితనం గౌరవంతో పనిచేసినందుకు కార్మిక శాఖ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన వెంకటస్వామి గారికి సంగారెడ్డి జిల్లా తరఫున అభినందనలు తెలిపారు. ఎంతో కష్టపడి పైకి వచ్చినటువంటి మంత్రి గారికి సంగారెడ్డి అంబేద్కర్ జిల్లా అసోసియేషన్ తరపున అభినందనలు తెలపడం గర్వంగా ఉందని ఆయన తెలిపారు. మునుముందు ఎంతో మంచి పదవులు రావాలని ఆకాంక్షిస్తూ ధన్యవాదాలు తెలుపడం జరిగినది.

## రత్నాపూర్ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో రమేష్



మల్లాపూర్ జూన్ 13 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని రత్నపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తహశీల్దార్ రమేష్ తనిఖీ చేశారు. అంగన్వాడీ టీచర్ కు మెను క్రమం పిల్లలకు ఆహారం అందించాలని తెలుపుతూ మరియు వర్షాకాలం నందు పిల్లలకు సరైన ఆహారం అందించాలని అలాగే పంపిణీ చేయబడిన కోడి గుడ్లను పరిశీలించారు ఈ కార్యక్రమములో నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు


## అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం

**– అమ్మ మాట అంగన్వాడి బాట**




పాలకుర్తి,జూన్ 13 (తెలంగాణ పత్రిక):తొర్రూరు గ్రామం లో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమం చెయ్యడం జరిగింది ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించి కొత్తగా నమోదు చేసుకున్న పిల్లలను ఆహ్వానించడం జరిగింది. ఆరు గురికి అక్షరాభ్యాసం చేయడం జరిగింది. మా అంగన్వాడి కేంద్రంలో చాలా సౌకర్యాలు ఉన్నాయి. పిల్లలకు అట పాట కథ సృజనాత్మకత శాస్త్రీయ పరిజ్ఞానం మంచి అలవాట్లు క్రమశిక్షణ పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుంది. కాబట్టి మీరు అందరూ 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను మా అంగన్వాడి కేంద్రంకు పంపించాలని తల్లులను కోరడం జరిగింది .అలాగే పిల్లలకు తల్లులకు ఎగ్ బిర్యానీ చేసి పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా పిల్లలకు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్, ఇంచార్జి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ,పంచాయతీ కార్యదర్శి మహేష్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి అంగన్వాడి టీచర్స్ అనసూయ , శోభ ఆయాలు మల్లీశ్వరి ,రాణి ఆశాలు పద్మ శోభ తల్లులు పిల్లలు కిషోర్ బాలికలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాకు గొంగిడి సునీత పరామర్శ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 13 (తెలంగాణ పత్రిక) : బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ప్రమాదవశాత్తు జారిపడిన ఘటనలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తుంటి ఎముకకు గాయమైన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. శుక్రవారం ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆమె ఆకాక్షించారు.

## పెంబట్ల గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా దొంగ రాజేందర్ ఉపాధ్యక్షుడు ప్రమోద్




సారంగాపూర్ తెలంగాణ దినపత్రిక జూన్ 13: సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా దొంగ రాజేందర్ ఉపాధ్యక్షులుగా బొమ్మకంటి ప్రమోద్ గ్రామస్తు నియమించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దొంగ రాజు ఉపాధ్యక్షుడు బొమ్మ కంటి ప్రమోద్ లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకై ఎల్లవేళలా కృషి చేస్తాము అని వారు పేర్కొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాయికోడ్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్



తెలంగాణ పత్రిక 13 రాయికోడ్ మండల పరిధిలోని పంపాడ్ గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు పంపాడ్ గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు ఏసయ్య కుమారుని వివాహ వేడుకలకు రాయికోడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, మాజీ వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్, బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి కార్యదర్శి కొల్లూర్ శంకర్ పాల్గొన్నారు., మాజీ వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్, బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి కార్యదర్శి కొల్లూర్ శంకర్ పాల్గొన్నారు


## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని సన్మానించిన దుర్గన్న సైన్యం నాయకులు



చర్ల జూన్ 13(తెలంగాణ పత్రిక): నల్లపు దుర్గాప్రసాద్ లు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా చర్ల మండలం పరిధిలో ఉన్న కుదునూరు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నల్లపు దుర్గాప్రసాద్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుర్గన్న సైన్యం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్
- ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారి



రాయికల్ జూన్ 13(తెలంగాణ ప్రతిక): నిబంధనలు అతిక్రమించి ఎరువుల విక్రయాలు జరిపితే వారిపై చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ హెచ్చరించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో వివిధ దుకాణాలను తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ విక్రయ కేంద్రాల యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దుకాణాలలోస్టాక్ బోర్డు ఏర్పాటు చేసి ఎరువుల క్రయ విక్రయాల వివరాలు నమోదు చేయాలన్నారు. లైసెన్స్ కాఫీలని విక్రయ కేంద్రాలలో ప్రదర్శనగా గోడకు అమర్చాలని, విక్రయించే ఎరువులకు సంబందించిన "ఓ "ఫామ్ లను తమ లైసెన్స్ లో నమోదు చేసుకోవాలని ఆమే సూచించారు. ధరల పట్టిక ప్రతి రైతుకి కనిపించే విధంగా అమర్చడంతో పాటు ప్రతి రోజు ఎరువుల నిల్వలను , రోజు వారి అమ్మకాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఎమ్మార్పీ ధరలకు మించి ఎరువులను అమ్మరాదని, రైతులకు కొనుగోలు రశీదు నీ ఫామ్ ఎం రూపకంగా ఇవ్వాలని,ఎరువుల అమ్మకాలను ఈ పాస్ , బయో మెట్రిక్ పద్ధతిన విక్రయాలు జరపాలని దుకాణాధారుల కు సూచించారు. ప్రతి నెలలో క్రయ విక్రయాల వివరాలు మండల కార్యాలయంలో సమర్పించాలన్నారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు.

- పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర వ్యవహారాల ఐటీ, పరిశ్రమల దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- శాంతి భద్రతల నిర్వహణ చాలా కీలక అంశం
- భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ . సదస్సుల నిర్వహణ
- రాబోయే 4 సంవత్సరాలలోహా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
- ఎలిగేడు మండలానికి నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలి
- ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి







పెద్దపల్లి, ప్రతినిధి , జూన్ 13 ( తెలంగాణ పత్రిక ): గత పాలకులు నాశనం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అదే సమయంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు లతో కలిసి ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మండల ఏర్పాటుకు కృషిచేసిన నాయకులు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతే ఇక్కడ పోలీస్ స్టేషన్ వచ్చిందని అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్టాల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేసే నాయకుడు పెద్దపల్లి ఎమ్మెల్యే గా ఉన్నారని మంత్రి అభినందించారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు అకస్మాత్తుగా ప్రజలలోకి వస్తారని, ఓడిపోయిన గెలిచిన తర్వాత కనిపించరని, పెద్దపల్లి ఎమ్మెల్యే మాత్రం ఓడిపోయిన సమయంలో కూడా పూర్తిస్థాయిలో ప్రజలలో ఉన్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడాహా ప్రజలలో ఉంటూ పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచిన్నం చేసినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అదనంగాహా నూతనంగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలంహా పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ది పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతిహా చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం,హా గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200హా శాతం పెంపు, పేదలకు సన్న బియ్యం పంపిణీ, 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లుహా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని, రాబోయే 4 సంవత్సరాల కాలంలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని ప్రభుత్వ లక్ష్యమన్నారు. మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుమాట్లాడుతూ, మండలం ఏర్పాటు చేసిన 24 సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా నేడు పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి హామీ మేరకు అత్యాధునిక సదుపాయాలతో ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. సామాన్య ప్రజలకు కష్టాలను పరిష్కరించే దిశగా పోలీస్ అధికారులు నేడు విధులు నిర్వహిస్తున్నారని, గ్రామ స్థాయి నుంచిహా పక్కాగా శాంతి భద్రతలు నిర్వహించేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని మంత్రి తెలిపారు. హా పోలీస్ స్టేషన్ కు చాలా తక్కువ మంది రావాలని, ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఎక్కడ ఆసుపత్రులను నిర్మించినా కూడా ప్రారంభోత్సవ సమయంలో ప్రాంత ప్రజలకు తక్కువ రోగాలు రావాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందాలని కోరుకుంటామని అదే విధంగా పోలీస్ స్టేషన్ కు రావాల్సిన పరిస్థితి ఎవరికి రావద్దని, తమ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను సొంత చుట్టాలు వస్తే ఏ విధంగా పరిష్కరిస్తామో ఆ విధంగా పోలీస్ సిబ్బంది పరిష్కరించాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలిగేడు మండలానికి అత్యధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. నిరుపేదలను స్పష్టంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలను వసతులను ప్రజా ప్రభుత్వం మెరుగుపర్చిందని, మన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సతీమణి ఇటీవల గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో ప్రసవించిందని ప్రభుత్వ ఆసుపత్రి ను ఉపయోగించే ప్రజలలో భరోసా కల్పించినందుకు మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించారు. హాపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోహా 57వ మండలంగా 2001 సంవత్సరంలో ఎలిగేడు ఏర్పాటు కావడం జరిగిందన్నారు. హాతెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ హామి గత పాలకులు నిర్లక్ష్యం చేసిందని, ప్రజా పాలన వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి ఒప్పించిహా నేడు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మండల ఆఫీసు, తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశామని,హా ప్రస్తుతం ప్రజా పాలనలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలిగేడు మండల ప్రజల కోసం రాబోయే విద్యా సంవత్సరం నాటికిహా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ,మన కమిషనరేట్ పరిధిలో నాలుగు నూతన పోలీస్ స్టేషన్ లను ఒకే రోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వర్యుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందన్నారు. ఎలిగేడు మండలంలో 12 గ్రామ పంచాయతీల పరిధిలో గల 20వేల జనాభాకు ఉపయోగపడేలా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని, 20 కిలోమీటర్ల ఏరియా పరిధిలో పోలీస్ స్టేషన్ నడిపించుకు నేందుకు అవసరమైన పోలీస్ సిబ్బంది ఎస్ఐ సిఐలను కేటాయించామని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను ఎలా రిసీవ్ చేసుకోవాలి అనే దానిపై సంపూర్ణ శిక్షణ సిబ్బందికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలోహా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

- పేదల కళ నెరవేరిన వేళ ఇందిరమ్మ ఇండ్లు శైలందర్ రెడ్డి




వెల్గటూర్ జూన్ 13(తెలంగాణ పత్రిక): ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని అంబారిపేట, మొక్కట్రావ్ పేట,ముత్తునూరు, రాంనూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. శుక్రవారం రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని 94 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గౌతమి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,వైస్ ఛైర్మన్ గొల్ల తిరుపతి,సింగిల్ విండో మాజీ ఛైర్మన్ పొనుగోటి రాంమోహన్ రావు,మాజీ ఎంపీటీసీ అనుమాల మంజుల,మాజీ ఉపసర్పంచ్ లు గుండాటి సందీప్ రెడ్డి,సింగతి వెంకటస్వామి,యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ గంధ్ర శ్రీకాంత్ రావు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుదరి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి,పోలోజు శ్రీనివాస్,సింగతి శ్రీనివాస్,కూస లక్ష్మణ్,గాజుల విజయ్,గుగ్రాల శ్రవణ్ రెడ్డి,బోడకుంటి రాజయ్య, బైరం రెడ్డి, మన్నె జితేందర్, గెల్లు శ్రీనివాస్,దావుల శషి,మ్యకల పోషయ్య, ముచ్చర్ల కొమురయ్య,దుర్గయ్య,లక్ష్మణ్, మేడి మల్లేష్,శ్రీరాముల గంగయ్య,పొట్ల శంకరయ్య,పోషమల్లు,తనుగుల సత్తయ్య, ఆరెళ్ళి శ్రీహరి,ఎలుక నాగమల్లు, రవి, రాకేష్, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్,ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు మంజూరు

- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 13 (తెలంగాణ పత్రిక): అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు బీబీనగర్ మండల కేంద్రంలో పి.ఆర్.జి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. పేదల సొంత ఇంటి కలను ప్రభుత్వం దశలవారీగా నెరవేరుస్తుందని ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వడం ఒక పండుగ వాతావరణంగా ఉందన్నారు. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే కుటుంబా లు బాగుంటాయని అన్నారు. రేకులు,పైకప్పులు లేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటూ బేస్మెంట్ కట్టుకున్న వారికి లక్ష రూపాయలు,లెంటల్ లెవెల్ వరకు నిర్మించుకున్న వారికి మరో లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఈ విధంగా మొత్తంగా ప్రతి ఇంటికి ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇల్లు కట్టుకునేందుకు ఇసుక,ఎలాంటి కొరత లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుందన్నారు. ప్రతి పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,సన్న బియ్యం అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిలువ నీడను కల్పించాలని గొప్ప ఉద్దేశంతో ప్రభుత్వం గొప్ప పథకం ప్రవేశపెట్టిందన్నారు. దశలవారీగా లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు,,ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,మండల స్పెషల్ అధికారి సుభాషిని,సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం




రాయికల్ జూన్ 13(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అధికారి మరియు గ్రామ ప్రత్యేకాధికారి సుష్మ విద్యార్థులచే అక్షరాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని విద్య లభిస్తుందని, విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి సర్కారు బడిలోనే జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, కడకుంట్ల వినోద్, పంచాయతీ సెక్రటరీ రాజేష్, అంగన్వాడీ కార్యకర్త పద్మావతి, కారోబార్ రాజేంధర్ పాల్గొన్నారు.

## చిల్లర్గి పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం...



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: పిట్ల మండలంలోని చిల్లర్గి ప్రాథమిక పాఠశాల లో బడి బాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేస్తూ, సరస్వతీ దేవిని ప్రార్థిస్తూ, విద్యార్థులచే ఓనమాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ హేమలత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం నుండి వచ్చి ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థుల విద్యాభ్యాసం ప్రారంభిస్తు, వారు భవిష్యత్తులో ఉన్నతంగా చదివి మంచి విలువలు , ఉన్నత ఆశయాలతో జీవితంలో రాణించాలని ఆశీర్వదించారు. చిల్లర్గీ పాఠశాలలో చక్కని ఉపాధ్యాయ బృందం ఉందని, వారి యొక్క సేవలను, అద్భుతమైన జ్ఞానాన్ని గ్రామస్తులందరూ వినియోగించుకోవాలని , విద్యార్థులందరినీ స్థానిక పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులందరూ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని వారి పిల్లలచే ఓనమాలు దిద్దించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ విఠల్ నవీన గంగాధర్ ప్రణీత అంగన్వాడీ టీచర్ శోభ , తల్లిదండ్రులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తోలకాలు.




తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్–13: తల్లాడ మండలంలోని నరసింహారావు పేట గ్రామం ఏన్కూర్ మండలం జన్నారం గుట్టలలో రాత్రి పగలు తేడా లేకుండా పెద్ద పెద్ద యంత్రాలు సహాయంతో తవ్వి తీసుకెళ్లడం జరుగుతుంది వీరికి ఎటువంటి ప్రభుత్వ పరిమిషన్స్ లేకుండా యదార్చగా డబ్బులు దండుకుంటున్నారు, అలాగే ప్రభుత్వానికి గండి కొడుతున్నారు దీనిపై సంబంధిత తాసిల్దార్ మైనింగ్, అధికారుల తగు వివరాలు సేకరించాల్సి ఉంది.ట్రిప్పర్స్ గ్రామాలలో అతి వేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయి ప్రజలకు దీని వలన భయభ్రాంతులకు గురవుతున్నారు తక్షణమే సంబంధిత అధికారులు తాసిల్దార్ ,ఆర్టీవో తగు చర్య తీసుకోవాలని. గ్రామ ప్రజలు కోరుతున్నారు

# మహిళా కమిషన్ చైర్మెన్ కు జన్మదిన శుభాకాంక్షలు..

**– శుభాకాంక్షలు తెలియజేసిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు.**



హుజురాబాద్ జూన్ 13 (తెలంగాణ పత్రిక): శుక్రవారం రోజు హైదరాబాదు లో తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క చిత్రపటం లడ్డు మరియు స్వామివారి ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మహిళా కమిషన్ చైర్మన్ ని ఒకసారి దేవస్థానం దర్శనం కోసం రావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోడిశాల పరమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ఎండి లాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఆటో వర్కర్స్ యూనియన్ వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్






(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 13): ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని మారెమ్మ తల్లి దేవాలయం నందు ఐ ఎన్ టీ యు సి కమల మెడికల్ ఆటో వర్కర్స్ యూనియన్ వనభోజన కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా నరేష్ నాయక్. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు పూల బొకే మరియు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఐ ఎన్ టీ యు సి జిల్లా అధ్యక్షులు కొత్త.సీతారాములు,కార్పొరేటర్ కమర్తపు.మురళి,ఆటో వర్కర్స్ యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ.కృష్ణ గార్లు పాల్గొని డ్రైవర్లకు పలు సూచనలు మరియు సలహాలు పాటించాలని అలాగే ఆటో యూనియన్ వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలు అండగా ఉంటామని వారిని ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమానికి వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.కిషోర్,బానోత్.హరి,ఆటో యూనియన్ నాయకులు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



తెలంగాణ పత్రిక (కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లారెబ్బెన మండలంలోని రేకుల గూడా ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు చేయడం ద్వారా పిల్లలను పాఠశాల వైపు ఆకర్షించేలా చేయవచ్చని అన్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తక్కల్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ రావు, నంబాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం , గోలేటిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నా

### ‘నిరుపేదల కలను నెరవేర్చిన సీఎం రేవంత్’



వెల్దుర్తిమండలం, జూన్, 13(తెలంగాణ పత్రిక): సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్నారని వెల్దుర్తి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 71 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలు అందించారు. త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టాలని వారికి సూచించారు.కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, కృష్ణ గౌడ్ టౌన్ ప్రెసిడెంట్ హాస్ల మల్లేశం ,సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, జీతయ్య గారి కృష్ణ ,జగ్గ శంకర్ గౌడ్, గిలకల మల్లేష్, గోవుల కిష్టయ్యమరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అమ్మ మాట - అంగన్వాడి బడి బాట

**– అంగన్వాడి కేంద్రాల ద్వారానే పిల్లల సమగ్ర అభివృద్ధి**
**– ప్రైవేట్ స్కూల్లు వద్దు అంగన్వాడి కేంద్రాలే ముద్దు**
**– మల్యాల ప్రాజెక్టు అధికారి సిడిపిఓ. వీరలక్ష్మి.**



కోడిమ్యాల జూన్ 13, తెలంగాణ పత్రిక: జగిత్యాల జిల్లా కొడిమ్యాల పట్టణంలోని అంగన్వాడి కేంద్రంలో తేదీ 13 -6 -2025 శుక్రవారం రోజున ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు అధికారి వీర లక్ష్మి ఆధ్వర్యంలో సూపర్వైజర్ సుధారాణి ,ఉమా అంగన్వాడి టీచర్లచే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ లత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది రెండున్నర సంవత్సరాల వయసు గల పిల్లలను గుర్తించడం అంగన్వాడి వ్యవస్థ ద్వారా నిర్వహించే కార్యక్రమాల%అబ% తెలియడంతో పాటు ప్రీ స్కూల్ విధానం ప్రాధాన్యతను వివరిస్తారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బడిబాటకు మంచి స్పందన వస్తుందని పిల్లల్ని ప్రైవేట్ స్కూల్ లోకి పంపకుండా అంగన్వాడి స్కూల్ కు పంపాలని అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తారని తద్వారా పిల్లల్లో సమగ్రాభివృద్ధి జరుగుతుందని ప్రతి తల్లిదండ్రులు పిల్లల్ని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలన్నారు.జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి నరేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో బోధించే బోధన ద్వారా మెదడు అభివృద్ధి పిల్లల్లో బాగా జరుగుతుందని కావున అందరూ అంగన్వాడి విద్యను నేర్చుకోవడానికి పిల్లలని అంగన్వాడికి పంపించాలని తెలియజేశారు.భోజన మెనూ లో భాగంగా ఎగ్ బిర్యానీ.పౌష్టికాహార పంపిణీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొడిమ్యాల మండల ఎంపీడీవో స్వరూప ఎంఈఓ శ్రీనివాస్ మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి సూపర్వైజర్లు పవిత్ర సుధారాణి ఉమా శారద జానకి జ్యోతి మహేశ్వరీలు మరియు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు, తల్లులు పిల్లలు హాజరైనారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి నిధుల మంజూరు హర్షనీయం

**– ప్రజా అభిప్రాయం మేరకే అభివృద్ధి పనులు**
**– కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్**



రాయికల్ జూన్ 13 (తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని అంగడి బజార్లో మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పడ్డ 18 మున్సిపాలిటీల అభివృద్ధికి అర్బన్ లోకల్ బాడీ పథకం కింద 270 కోట్లు నిధులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని అన్నారు. కాగా రాయికల్ మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు.గత ప్రభుత్వం రాయికల్ మున్సిపాలిటీ కేటాయించిన 25 కోట్ల నిధులను ప్రణాళిక లేకుండా పనులు చేపట్టారని విమర్శించారు.ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలే తప్ప అవసరంలేని పనులు చేపట్టడంతో నిధులు దుర్వినియోగం అయ్యా అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన 15 కోట్ల నిధులను ప్రజా అభిప్రాయం మేరకు అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,షర్మిల, లత,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్,బత్తిని భూమయ్య,వాసం దిలీప్, షాకీర్,కడకుంట్ల నరేష్,మున్ను, షంషీర్,అశోక్,మోబిన్,రాకేష్ నాయక్,రాజేష్,సంతోష్,నరసింహారెడ్డి,రాజారెడ్డి,ఆనందం, లక్ష్మీనారాయణ,రవి,తదితరులు పాల్గొన్నారు.

# 800 ఏళ్ల చరిత్ర గల విగ్రహం

**– చారిత్రక ఆధారాన్ని కాపాడుకోవాలి**
**– కొలిపాక శ్రీనివాస్, తెలంగాణ కొత్త చారిత్రక బృందం చరిత్రకారుడు**




నంగునూరు, జూన్ 13(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట అర్బన్ మండలంలోని వెల్కటూర్ గ్రామంలో ఉన్న మారకమ్మ విగ్రహం వయసు 800 సంవత్సరాలు. ఈ విషయం విగ్రహం పీఠం మీద చెక్కినహొశాసనం ద్వారా తెలుస్తోందని కొత్త తెలంగాణ చారిత్రక బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఎనిమిది శతాబ్దాల(800 వందల ఏళ్ల) కిందట కాకతీయ సామ్రాజ్యంలో ఈ విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు తెలుస్తోంది. కాకతీయుల పాలనలో క్రీ.శ.1225 ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారు. కాకతీయ సామ్రాజ్యంలో 1225 జూన్ 14 తేదీన వెల్కటూరు గ్రామంలో ఈ దేవత విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ దేవత పేరు మారకమ్మ అని చెక్కి ఉండడంహొమరొక విశేషం. ఇంత ముందు ఇది రోడ్డు పక్కన భూమిలో కూరుకొనిహొ ఉండేది. గుడి కట్టడం కోసం విగ్రహాన్ని బయటకు తీయించారు. విగ్రహం ముక్కు ధ్వంసం కావడంతో విగ్రహాన్ని గుడి కట్టకుండా అలాగే ఉంచారు. ఎనిమిది శతాబ్దాల ఏళ్లహొచరిత్ర కలిగిన ఈ విగ్రహం ప్రస్తుతం పోచమ్మ దేవాలయం వద్ద రహదారి పక్కన ఎండకు ఎండుతూ వానకు తడుస్తోంది. ఇప్పటికైనా ఈ విగ్రహాన్ని ఏదైనా దేవాలయం కప్పు కిందకు చేర్చి, గ్రామ చరిత్రకు లిఖిత పూర్వక ఆధారం అయిన దీనిని రక్షించుకోవాలనిహొకొత్త తెలంగాణ చరిత్ర బృందం చరిత్ర కారుడు కొలిపాక శ్రీనివాస్హొగ్రామస్తులను కోరారు.

## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం

**– శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చన సేవ**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 13 (తెలంగాణ పత్రిక): అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రదాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

**– తహసిల్దార్ మండలోజు కిరణ్ కుమార్**



కొడిమ్యాల, జూన్ 13, (తెలంగాణ పత్రిక )కోడిమ్యాల మండలంలోని గౌరాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా వారు మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు.భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.భూభారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని తహసిల్దార్ కిరణ్ కుమార్ రైతులకు సూచించారు.రైతుల నుంచి రెవెన్యూ సమస్యలకు సంబంధించిన.71 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆర్ ఐ కరుణాకర్.గ్రామ పెద్దలు, రైతులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించిన డైరెక్టర్

**– పేదోడి సొంత ఇల్లు సాకారం అవుతున్న వేల**



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జూన్ 13): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ కావడంతో మొట్టమొదటిగా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జనగాని శివకృష్ణ గౌడ్ చేతుల మీదిగానరెడ్ల లక్ష్మిభర్త నరసింహారెడ్డి పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులను ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనగాని శివకృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు అహర్నిశలు శ్రమిస్తారని అన్నారు. పేద ప్రజల కల సొంత ఇల్లు అని ఆ కలను ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్ గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ సంతోష్ గౌడ్, ఉపసర్పంచ్ దబ్బేట అశోక్, నరెడ్ల లక్ష్మి , సీతారాంరెడ్డి, జనగాని చంద్రశేఖర్, జనగాని కరుణాకర్ ,తోకల విజయేందర్ రెడ్డి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డాక్టర్స్ అసోసియేషన్ ఎమ్మెల్యేకు సన్మానం



సత్తుపల్లి, జూన్ 13, (తెలంగాణ పత్రిక): సత్తుపల్లి పట్టణం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) జనరల్ సెక్రటరీ గా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నియమితులైన సందర్భంగా సత్తుపల్లి డాక్టర్స్ అసోసియేషన్ బాధ్యులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.


### క్యాన్సర్ తో బాధపడుతున్న మధ్యాహ్న భోజన కార్మికురాలుకు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

**– దాతలు ప్రభుత్వం సహకరించి ఆదుకొని ప్రాణబిక్ష పెట్టాలని కుటుంబ సభ్యుల వేడుకోలు...**



రాయికల్ జూన్ 13 (తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు పడాల శాంతమ్మ (50) క్యాన్సర్ వ్యాధి బారినపడడంతో ఇటిక్యాల ఉన్నత పాఠశాల ప్రస్తుత, పూర్వ ఉపాధ్యాయులు, కొందరు గ్రామపెద్దలు కలిసి చెరో వెయ్యి చొప్పున 21 మంది ఇరవై ఒక్క వేల రూపాయలు నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్,యు.పి.పి. రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పి.ఆర్.టి.యు రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, ఎద్దండి రమేష్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి ఉపాధ్యాయ బృందం పేషెంట్ కు అందజేశారు. కరీంనగర్ సుశ్రుత హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరడంతో ఇప్పటికే మూడు సార్లు ఆపరేషన్ చేసారు. 4 లక్షల వరకు ఖర్చు కావడం తో అప్పులు చేసి ఆ డబ్బులు చెల్లించారు. ఈ ఆపరేషన్ లు సక్సెస్ కాకపోవడంతో పేషెంట్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నది. హైదరాబాద్ కు పోయి చికిత్స పొందితే బ్రతికే అవకాశం వుందని డాక్టర్ లు సూచిస్తున్నారు. హైదరాబాద్ పోతే మరో ఐదారు లక్షలకు పైగా ఖర్చు అవుతుందనడంతో డబ్బులు లేక, అప్పులు దొరకక కుటుంబికులు రోదిస్తున్నారు. దాతలు, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఎవరైనా దాతలు స్పందించేవారు 9000938490 కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు పంపి ప్రాణబిక్ష పెట్టగలరని కోరుతున్నారు.

### వేములవాడ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ


Date 13/06/2025
పత్రికా ప్రకటన
PRINCIPAL
TGMRS/JC Vemulawada Boys-1
Rajanna Siricilla Dist.

వేములవాడ, జూన్,13, తెలంగాణ పత్రిక: వేములవాడ లోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాల యందు మిగిలిన సీట్లకు గాను దరఖాస్తు స్వీకరణ జరుగుతున్నది. 5,6,7 మరియు 8 వ తరగతి విద్యార్థులకు (ముస్లిం, క్రిస్టియన్, బుద్ధి, సిక్కు,జైన) సీట్లకు అవకాశం కలదు. సంబంధిత ఆధార్ డాక్యుమెంట్లతో పాఠశాల యందు సంప్రదించగలరు. 100% పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన పాఠశాల అని మరియు సిరిసిల్ల జిల్లాలో ఇంటర్ ఒకేషనల్ లో రాష్ట్రస్థాయి ఇంటర్ లో మొదటి ర్యాంకు సాధించిన గురుకుల కళాశాలని ఇందులో ఎం ఎల్ టి, డిటి ,మొదటి సంవత్సరంలో మైనారిటీ సీట్లకు అవకాశం కలదు అని తెలిపారు. పూర్తి అనుభవాగ్యులైన అధ్యాపక బృందంతో ప్రైవేట్ విద్యాసంస్థలతో పోటీపడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. విద్యార్థులకు పూర్తి ఉచితంగా అన్ని సదుపాలతో ప్రభుత్వం గురుకుల పాఠశాల యందు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అడ్మిషన్ వివరాల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. 79950579080 , 8008973439. ఇంటర్మీడియట్ 7097213355.

## ఘనంగా అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**– వీణవంక సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి..**





వీణవంక (ప్రతినిధి, జూన్ 13( తెలంగాణ పత్రిక): వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో హుజూరాబాద్ ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి పూజ చేస్తూ, సామూహిక అక్షరాభ్యాసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టర్ సూపర్వైజర్ జి రమాదేవి హాజరై మాట్లాడుతూ... ప్రీ ప్రైమరీ పిల్లలకు అక్షరాభ్యాసం తో చదువు నేర్పుకోవడం ఆరంభం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేసిందని, అంగన్వాడి కేంద్రాలలో ప్రీ ప్రైమరీ పిల్లలకు ఆంగ్ల విద్యను అందించడంలో అంగన్వాడీ టీచర్లు సన్నిద్ధతతో ఉన్నారని, అంగన్వాడీ కేంద్రాలు అలనా- పాలనా కేంద్రాలుగా పేరుగాంచాయని అన్నారు. అలాగే వీణవంక మండల కేంద్రంలోని ఏరియా సమీపంలో ఉన్న ప్రైమరీ స్కూల్లో సామూహిక అక్షరాభ్యాసాన్ని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ టీచర్లు, అంగన్వాడి టీచర్లు, తల్లులు, ప్రీ ప్రైమరీ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సులి మహిళలకు




తెలంగాణ పత్రిక ( కొమరం భీ ం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎఎస్పీ చిత్తరంజన్ ఐ.పి.ఎస్ పర్యవేక్షణ లో శు క్రవారం నక్కల గూడా గ్రామంలోని మహిళలకు బాలికలకు భరోసా ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భరోసా టీం ఇంచార్జ్ మహిళ ఎస్.ఐ తిరుమల మాట్లాడుతూ బాల బాలికలకు భరోసా సెంటర్లు ఏ విధంగా సహాయ పడతాయో వివరించారు. అత్యాచార బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉ ంటుందని, భరోసా సెంటర్లో బాధితులకు లభించే సేవల గురించి వివరించారు. లీగల్ అడ్వైజర్ మాట్లాడుతూ బాలికలకు సేఫ్ టచ్ మరియు అన్ సేఫ్ టచ్ టచ్ , ఫోక్సో చట్టం గురించి మరియు పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి , ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉ ండాలని , విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు. బాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఎలా ముందుకు వెళ్లాలో వివరించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అవగాహన కల్పించడం జరిగింది. మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు , నష్టాలు గురించి తెలియజేశారు. భరోసా కౌన్సిలర్ మాట్లాడుతూ.... ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీం , భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. భరోసా నెంబర్ 8712670561 తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా టీం లీగల్ సపోర్ట్ పర్సన్ శైలజ, కౌన్సిలర్ జీవిత, ఏ.ఎన్.ఎం విజయ లక్ష్మీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది



నంగునూరు, జూన్ 13 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం విద్య కు అత్యధిక ప్రాధాన్యత నిచ్చి పలు సౌకర్యాలు కల్పిస్తోందని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు. అమ్మ మాట అంగన్వాడి బాట, బడి బాట కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో కేంద్ర ప్రాథమిక పాఠశాలలోని అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కొత్తగా అంగన్వాడి కేంద్రంలో చేరిన మూడు సంవత్సరాల పైబడి వయసు కలిగిన పిల్లలకు పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, అంగన్ వాడి టీచర్ తోట పద్మ, ఆశా కార్యకర్త అరుణ, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడి పరిధిలోని పిల్లల తల్లిదండ్రులు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

## ప్రతి ఇంటికి సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా నీటిని అందిస్తాం.

**– మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



ఏటూరునాగారం(ములుగు) జూన్13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రతి ఇంటికి సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా నీరు అందించుటకు నీటి శుద్ధీకరణ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ యంత్రాన్ని (ఆటోమేటిక్ క్లోరినేషన్ డౌసింగ్ సిస్టము) రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలోనే మొట్టమొదటగా ఏర్పాటు చేయబడిన "ఈ సాంకేతికత లక్షలాది మందిని తాగునీటి సమస్యనుండికాపాడుతుందని,ప్రతి గ్రామీణ ఇంటికి సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా నీరు అందుతుందని, సెన్సార్ ఫీడ్బ్యాక్ ఆధారంగా ఆటోమేటెడ్ డోసింగ్ అవుతుంది. మానవ తప్పిదాలు, నిర్వహణ ప్రయత్నాలను బాగా తగ్గిస్తుందని తెలుపుతూ ఈ సాంకేతికత జల్ జీవన్ మిషన్ కోసం ఒక ముఖ్యమైన ముందడుగు అని సార్వత్రికంగా స్వచ్ఛమైన తాగునీటిని పొందాలనే జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉ ందని తెలిపారు.

ఇనిషియేటివ్ ఇంజనీరింగ్ కంపెని ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ వ్యవస్థ జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ద్వారా ఎంపానెల్ చేయబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపాల్ కమిషనర్ సంపత్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మాజి పంచాయతీ కార్యదరి రఘు, తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

**– సంగారెడ్డి తహసీల్దార్ జయరాం నాయక్ తెలిపారు.**



సంగారెడ్డి జూన్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ఫర్ నీది టీ మాణిక్యం: రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి మండల తా తహశీల్దార జయరాం నాయక్ అన్నా రూ. సంగారెడ్డి మండలంలోని కల్వకుంట గ్రామంలో రెవెన్యూ సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సదస్సులో దరఖాస్తులు చేసుకుంటే భూ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇదివరకు ప్రజావాణి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో ఇచ్చేవారు కాబట్టి ఇప్పుడు మేమే ప్రతి ఊర్లో రెవెన్యూ సదస్సులు పెట్టి ఎవరు భూమి వారికి చేసి ఇచ్చే విధంగా ఆమోదయోగ్యమైన ఈ యొక్క రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులందరూ గాని ఇక భూ తగాదాలు ఎవరికి ఉన్న ఎలాంటి అభ్యంతరాలు లేకుండా మాకు రాతపూర్వకంగా రాసిచ్చి నట్లయితే, మేము మీ యొక్క పత్రాన్ని తీసుకొని శీతల స్థాయిలో పరిశీలించి ఆ యొక్క సమస్యను పూర్తిగా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సదస్సులకు అపూర్వ స్పందన రావడంతో ప్రతి విలేజ్లో రెవెన్యూ సదస్సులను పెడుతున్నామని ఇట్లాంటి అప్పుడు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. భూభారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని తహసిల్దార్ జయరాం నాయక్ తెలిపారు.

## తెలంగాణ పత్రిక రిపోర్టర్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు



రాజన్న సిరిసిల్ల జిల్లా(తెలంగాణ పత్రిక జూన్,13): రాజన్న సిరిసిల్ల జిల్లా విర్నపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ పత్రిక రిపోర్టర్ , సహచర మిత్రుడు తిప్పర్తి కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కళ్యాణ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక తోటి సహచరులు మాట్లాడుతూ, కళ్యాణ్ రాసిన ప్రతి వార్తా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాసేవాడని గుర్తు చేశారు. అయన నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అని తోటి రిపోర్టర్ లు అన్నారు. తెలంగాణ పత్రిక విర్నపల్లి మండల రిపోర్టర్ తిప్పర్తి కళ్యాణ్ కు తెలంగాణ పత్రిక యాజమాన్యం తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరం

**– జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 13 (తెలంగాణ పత్రిక): భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరమవుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శు క్రవారం రోజు భువనగిరి మండలం లోని పెంచికల్ పహాడ్ గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సు లో పాల్గొని భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. భూ భారతి రెవిన్యూ సదస్సు లో రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025, రెవెన్యూ గ్రామసభల పై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను పక్కాగా వినియోగించుకోవాలన్నారు,అధికారులు పహానీ లతో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు.

అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తున్నామని అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు. భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ లు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## డీఈఓ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం



పాలకుర్తి,జూన్13 (తెలంగాణ పత్రిక):ఆచార్య జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు ఎంపీపీ ఎస్ పాలకుర్తి మరియు టెంపుల్ కాలనీ పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి .ఈ సంవత్సరం నుండి %ూ ×% ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులు కూడా ప్రారంభించడం జరుగుతుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కూడా వేగవంతం చేసి పాఠశాలల్లో టాయిలెట్, డ్రింకింగ్ వాటర్, మైనర్ రిపేర్, ఎలక్ట్రిసిటీ మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్స్, యూనిఫార్మ్స్, పౌష్టిక ఆహారం వారానికి మూడు కోడిగుడ్లు, రాగి జావా అందించడం జరుగుతుంది .

అనుభవజ్ఞులైన అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోకి పంపించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల పాలకుర్తి చాలా అద్భుతంగా రంగుల మయంగా ఉందని ప్రధానోపాధ్యాయున్నీ ,ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యా శాఖఅధికారి పోతుగంటి నరసయ్య కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభారాణి, టెంపుల్ కాలనీ ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి అశోక్, ఉపాధ్యాయులు మునిగాల శ్రీనివాస్, విజయ్ కుమార్,సట్ల విజేందర్, శ్రీనివాస్, మంజుల, అష్రాఫ్ సుల్తానా, నరసింహమూర్తి, మామిండ్ల సొమ్మల్లు రాజేందర్,సంపత్ కుమార్.ఎం ఆర్ సి సిబ్బంది , రమేష్, కిషన్, ఇందిర, అరుణ సరేష్, సునీత, సాంబయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గత సంవత్సరం మూసి వేయబడిన ప్రాథమిక పాఠశాల కురుమగూడెం పాఠశాలను ప్రధానోపాధ్యాయులు సురేష్ నాయకత్వంలో పునః ప్రారంభించడం జరిగింది. గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా లస్మక్కపల్లి లో అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమం..



వీణవంక ప్రతినిధి, జూన్ 13( తెలంగాణ పత్రిక): వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో 'అమ్మ మాట అంగన్వాడి బాట' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రానికి పిల్లలని పంపిస్తే పిల్లలకు పోషకాహారం అందిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంగ్లీష్ బోధన అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మల్లీశ్వరి, తల్లులు, ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య మెరుగుపరచాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 13 (తెలంగాణ పత్రిక): జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య మెరుగుపరచాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ఆదేశించారు. బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కళాశాల ప్రిన్సిపల్స్ తో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... కళాశాల వారిగా ఇచ్చిన అడ్మిషన్ల టార్గెట్ ను ఎన్ని అడ్మిషన్లు వచ్చాయని సమీక్షించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా బోధన అందించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విదార్థి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం అందిస్తున్న సకల సౌకర్యాల,బోధన గురించి తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. విద్యార్థులు ఒక ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా పేద విద్యార్థులకు లెక్చరర్ మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉ ండదన్నారు. టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలిచి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ సమీక్షలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల ప్రవేశానికి ఎంపిక పోటీలు..

**– మండల విద్యాధికారిణి శోభారాణి..**




వీణవంక ప్రతినిధి, జూన్ 13( తెలంగాణ పత్రిక): క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలు తేదీ 18 జూన్ 2025 వీణవంక మండల స్థాయి క్రీడాపాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలు జడ్పీహెచ్ఎస్ వీణవంక ఆవరణలో నిర్వహిస్తున్నట్లుమండల విద్యాధికారిణి శోభారాణి ఓ ప్రకటనలో తెలియ జేశారు. మండలం లోని నాల్గవ తరగతి చదువుతూ.. తేదీ 01 సెప్టెంబర్ 2016 నుండి 31ఆగష్టు 2017 మధ్య జన్మించిన విద్యార్థులు పాల్గొనవచ్చు. ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు టి జి ఎస్ ఎస్. తెలంగాణ. గౌట్. సైట్ లో లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకొని ఫారం, ఆధార్ జిరాక్స్ , పాఠశాల స్టడీ సర్టిఫికెట్ , మూడవ తరగతి చదివిన ప్రోగ్రెస్ కార్డు తో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు . పూర్తి వివరాలకు మండల కన్వినర్ పోతన శ్రీనివాస్ 9346120205 సెల్ నంబర్ లో సంప్రదించాలని కోరారు.

## కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**– పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము.**
**– కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**
**– తిప్పాపూర్ గోశాలలో 50 జతల కోడెల పంపిణీ.**



వేములవాడ, జూన్, 13, తెలంగాణ పత్రిక: కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 50 జతల కోడెలను 100 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా మొత్తం 375 జతలు. 750 జీవాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం , జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటీ లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి..

**– యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..**




వీణవంక ప్రతినిధి, జూన్ 13( తెలంగాణ పత్రిక): వీణవంక మండలంలోని విద్యార్థులకు బాసర ఆర్ జి యు కె టి ఐఐఐటి 2025-26 కళాశాల ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ప్రస్తుతం 10.వ తరగతి విద్యార్థుల మార్కుల ఆధారంగా సీట్లు భర్తీ చేస్తారు బాసర ఐఐఐటీ లో మొత్తం 1650 సీట్లు ఉంటాయి. జూన్ 21 వరకు ఆన్లైన్లో దరఖాస్తు తీసుకోవడం జరుగుతుందని,యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి మాట్లాడుతూ... ఆధునిక గ్రామదర్శిని కంప్యూటర్ సెంటర్లో బాసర ఐఐఐటి అడ్మిషన్ కోసం ఆన్లైన్లో ఉచితంగా అప్లైచేయడం జరుగుతుందని, విద్యార్థులు పదో తరగతిలో మీకు ఎక్కువ మార్కులు వచ్చి ప్రభుత్వ స్కూల్లో చదివిన విద్యార్థులకి 24 మార్కులు అదనంగా కేటాయిస్తారని, విద్యార్థులకు మంచి అవకాశం ఉంటుందని, విద్యార్థులు అందరూ వెబ్సైట్ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. ఆర్ జి యు కె టి. ఏసీ. ఇన్ లో వివరాలు తెలుసుకోవచ్చునని, నాణ్యమైన మంచి ప్రమాణాల ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థానాలలో నిలవాలన్నారు.

## ఆర్ టి సి హైదరాబాద్ స్టాండింగ్ కౌన్సిల్ సృష్మన్ రెడ్డి నియామకం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 13: ఆర్ టి సి హైదరాబాద్ స్టాండింగ్ కౌన్సిల్ సృష్మన్ రెడ్డి నియామకం అయినందున నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు బార్ కౌన్సిల్ సభ్యుల రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యం లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అజార్ కిషన్ రావు, నారాయణ దాస్ శ్యామ్ బాబు, శ్రీనివాస్ గౌడ్,సురేష్, జగన్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,ఇంతియాజ్,ప్రకాశ్,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ భారీగా పెరిగిన ధరలు..

బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండు నెలల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలోనే.. గురువారం బంగారం ధర భారీగా పెరిగింది. బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండు నెలల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలోనే.. గురువారం బంగారం ధర భారీగా పెరిగింది. 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష మార్కుకు చేరువైంది. దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,280గా ఉంది. కిలో వెండి ధర ఒక లక్షా 9వేలు పలుకుతోంది. అయితే.. ప్రాంతాల వారీగా బంగారం ధరలు మారుతుంటాయి.. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. హైదరాబాద్ లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.880 పెరిగి రూ.99,280 కి చేరింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.800 పెరిగి రూ.91,000 లుగా ఉంది. కేజీ వెండిపై రూ.100 తగ్గి రూ. 1,18,900గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.880 పెరిగి రూ.99,280 కి చేరింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.800 పెరిగి రూ.91,000 లుగా ఉంది. కేజీ వెండిపై రూ.100 తగ్గి రూ.1,18,900గా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 9,928, 22 క్యారెట్ల ధర 90,100 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,900 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,430, 22 క్యారెట్ల ధర 90,115గా ఉంది కిలో వెండి ధర రూ.1,08,900 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,280, 22 క్యారెట్ల ధర 90,100గా ఉండగా.. కిలో వెండి ధర రూ.1,18,900 లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,280, 22 క్యారెట్ల ధర 90,100గా ఉండగా.. కిలో వెండి ధర రూ.1,08,900 లుగా ఉంది. వాస్తవానికి పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో తగ్గినట్లే తగ్గి.. మళ్లీ బంగారం ధరలు భారీగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.





# ఇంట్లో ఎంత డబ్బు ఉంచుకోవచ్చు..
# ఈ ఆధారాలు లేకుంటే చిక్కులే!

మీ ఇంట్లో నగదు ఎంత ఉంచుకోవచ్చు అనే సందేహం చాలామందికి ఉంటుంది. 'అధికారులు ఎక్కడ పట్టుకుంటారో' అనే భయం చాలామందిలో ఉంది. కానీ, నిజంగానే నగదు నిల్వపై చట్టపరమైన పరిమితులు ఉన్నాయా? ఆదాయపు పన్ను శాఖ నియమాలు ఏం చెబుతున్నాయి? ఇంట్లోనో, ఆఫీసులోనో, చేతిలోనో ఎంత నగదు ఉండొచ్చన్న చర్చ తరచుగా జరుగుతుంటుంది. "అమ్మో! ఇంట్లో ఎక్కువ డబ్బు పెట్టుకుంటే ఐటీ రైడ్స్ వస్తాయి" అన్న భయం చాలామందిలో ఉంది. వార్తల్లో తరచుగా 'రొట్టెలు కాల్చినంత డబ్బు స్వాధీనం' వంటి శీర్షికలు కనిపించడంతో ఈ భయం మరింత పెరుగుతుంది. కానీ, నిజంగానే నగదు నిల్వపై పరిమితులున్నాయా? చట్టం ఏం చెబుతుంది? నిజానికి, భారతదేశంలో నగదు నిల్వపై ఎటువంటి చట్టపరమైన పరిమితులు లేవు. మీరు ఎంత డబ్బునైనా ఇంట్లో, ఆఫీసులో, చేతిలో ఉంచుకోవచ్చు. దీనిపై ఎలాంటి నియంత్రణలు, నిబంధనలు లేవు. ఆదాయపు పన్ను శాఖ కూడా 'ఇంతే నగదు ఉంచుకోవాలి' అని ఎక్కడా నిర్వచించలేదు. మరి, ఐటీ అధికారులు డబ్బు ఎందుకు స్వాధీనం చేసుకుంటారు? ఇక్కడే అసలు విషయం ఉంది. డబ్బు ఎంత ఉంది అన్నది కాదు, ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది అన్నదే కీలకం. మీ దగ్గర ఉన్న ప్రతి పైసాకు సరైన ఆధారం ఉండాలి. జీతంగా సంపాదించినదా, ఆస్తి అమ్మినదా, వ్యాపారం ద్వారా వచ్చినదా.. ఇలా డబ్బు వచ్చిన మార్గం చట్టబద్ధమైనదై ఉండాలి.ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 68, 69బి ప్రకారం, ఆదాయానికి మించి కూడబెట్టిన ఆస్తులు, నగదు గురించి వివరించాల్సి ఉంటుంది. ఒక వ్యక్తి వద్ద స్వాధీనం చేసుకున్న నగదుకు అతను సరైన వివరణ ఇవ్వలేకపోతే, అది లెక్కల్లో చూపని ఆదాయంగా పరిగణించబడుతుంది. అప్పుడు ఆ మొత్తంపై 78 శాతం వరకు భారీ జరిమానా విధించవచ్చు.కట్టలు కట్టలుగా డబ్బు ఉన్నా, ప్రతి రూపాయికి సరైన పత్రాలు, సంపాదన మార్గం, పన్ను చెల్లింపు రుజువులు చూపిస్తే సరిపోతుంది. ఇవి మీ ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, వ్యాపార లావాదేవీల లెక్కలు, ఆదాయపు పన్ను రిటర్నులలో స్పష్టంగా కనిపించాలి. కాబట్టి, భారతదేశంలో డబ్బు కలిగి ఉండటం నేరం కాదు. అది సరైన మార్గంలో సంపాదించినదై ఉండాలి. దానికి సంబంధించిన పత్రాలు పక్కాగా ఉండాలి. లేకపోతేనే చిక్కులు తప్పవు.

# యూఎస్ స్టాక్స్‌పై
# భారతీయ పెట్టుబడిదారుల ఆసక్తి..




భారతదేశంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు మారుతున్నాయి. ముఖ్యంగా స్థిర ఆదాయాన్ని చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో మాత్రమే కాకుండా ఇటీవల కాలంలో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతున్నారు. అయితే కొంత మంది మాత్రం యూఎస్ స్టాక్ మార్కెట్ వైపు ఆసక్తి చూపుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీల్లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. యుఎస్ స్టాక్ మార్కెట్ ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ కంపెనీలలో కొన్నింటికి ఆతిథ్యం ఇస్తుంది. ఆపిల్, గూగుల్, ఫేస్‌బుక్, జనరల్ మోటార్స్ వంటి కంపెనీలు యూఎస్ స్టాక్ మార్కెట్‌లో ఉంటాయి. ఈ ప్రపంచ దిగ్గజాలలో పెట్టుబడి పెట్టడం వలన మీరు మీ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యపరచవచ్చు మరియు భారత స్టాక్ మార్కెట్ దాటి వారి వృద్ధి ప్రయాణంలో పాల్గొనవచ్చు. భారతదేశంలో అమెరికా స్టాక్ బ్రోకర్లు లేనందున అమెరికా ఈక్విటీలలో పెట్టుబడిదారులు పాల్గొనడానికి సహాయపడటానికి అనేక భారతీయ వేదికలు ఉన్నాయి. భారతీయ పెట్టుబడిదారులు యూఎస్ స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికి రెండు ప్రాథమిక మార్గాలను అన్వేషించవచ్చు. ప్రత్యక్ష పెట్టుబడి అంటే యూఎస్ కంపెనీల షేర్లను నేరుగా కొనుగోలు చేయవచ్చు. పరోక్ష పెట్టుబడి అంటే మ్యూచువల్ ఫండ్స్ లేదా ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు) ద్వారా ఎక్స్‌పోజర్ పొందవచ్చు. చాలా మంది భారతీయ బ్రోకర్లు యూఎస్ బ్రోకర్లతో భాగస్వామ్యాలను కలిగి ఉన్నారు. దీని వల్ల మీరు విదేశీ ట్రేడింగ్ ఖాతా ద్వారా యూఎస్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఖాతాను తెరవడానికి మీరు డాక్యుమెంటేషన్‌ను అందించాల్సి ఉంటుంది. కానీ పెట్టుబడి ఉత్పత్తులపై పరిమితులు లేదా ట్రేడింగ్ ఫ్రీక్వెన్సీ వంటి కొన్ని పరిమితులు వర్తించవచ్చని గమనించడం ముఖ్యం. అదనంగా ఇందులో ఉన్న ఛార్జీల గురించి తెలుసుకోవాల్సి ఉంటుంది. బ్రోకరేజ్ ఫీజులు మరియు కరెన్సీ మార్పిడి ఖర్చులు గణనీయంగా ఉంటాయి.

# ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం..
# జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..!



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. కొత్త ఉద్యోగ ఆఫర్లను స్వీకరించడం అనేది ఇంజినీరింగ్ విద్యార్థులకు కలగా ఉంటుంది. ఆఫర్ రాగానే తమ లైఫ్ సెట్ అయిపోయినట్లే అని భావిస్తూ ఉంటారు. ఫ్యామిలీతో పాటు ఫ్రెండ్స్‌కు ఈ విషయాన్ని చెప్పి ఆనందపడుతూ ఉంటారు. అయితే జాయినింగ్ రోజునే సారీ మీ ఆఫర్ రిజెక్ట్ చేశామని మెసేజ్ వస్తే ఆ విద్యార్థి పరిస్థితి ఎలా ఉంటుంది? ఇప్పటికే విషయాన్ని అందరికీ చెప్పిన తాను నలుగురిలో తల ఎలా ఎత్తుకోవాలో? అనే అవమాన భారంతో చాలా మంది కుమిలి పోతున్నారు. ఈ విషయాన్ని పక్కనపెడితే ఇప్పటికే ఉద్యోగం చేస్తున్న వారు మంచి భవిష్యత్ కోసం వన్ మంత్ నోటీస్ ఇచ్చి కొత్త ఉద్యోగంలో చేరుదామనుకుంటే ఈ రివోక్ లెటర్ మానసికంగా కుంగదిస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థి ప్రసాద్ చౌరే అనే విద్యార్థికి ఇలాంటి కష్టమే వచ్చింది. గత సంవత్సరం డిసెంబర్‌లో, క్యాంపస్ ప్లేస్‌మెంట్ సమయంలో చౌరేకు బిజినెస్ అనలిస్ట్‌గా ఆఫర్ వచ్చింది. అతని ఆన్‌బోర్డింగ్ పత్రాలను సేకరించిన కంపెనీ నుంచి అధికారిక ఆఫర్ లెటర్‌ను పొందడమే కాకుండా డ్యూయల్ ఎంప్లాయిమెంట్‌ను నిషేధిస్తూ ఒక ప్రకటనపై సంతకం చేశాడు. జూన్ 2న చేరడానికి కొన్ని రోజుల ముందు చౌరే తన ఆన్‌బోర్డింగ్ వాయిదా గురించి సందేశం అందుకున్నాడు. చేంజ్ ఇన్ రిక్వైర్‌మెంట్స్ ఫర్ ఫ్యూచర్ బిజినెస్ అని మెన్షన్ చేస్తూ అతడికి మెయిల్ వచ్చింది. దీంతో కంగుతినడం అతని వంతు అయ్యింది. కలల ఉద్యోగం గురించి అందరికీ చెప్పానని చివరకు ఇలా అయ్యిందని వాపోయాడు. తోటి లింక్డ్ఇన్ వినియోగదారులు కామెంట్స్‌లో విభాగానికి వెళ్లి చౌరేకు మద్దతు తెలిపారు. మరికొందరు చివరి క్షణంలో ఇలాంటి రద్దులు ఎలా సాధారణ పద్ధతిగా మారాయో? అని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఈ స్టాక్‌పై రూ.4 లక్షల పెట్టుబడి..
# ఏడేళ్లలోనే రూ.56 లక్షల లాభం..




స్టాక్ మార్కెట్ ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పలేం. కానీ దీనిపై పరిశోధన చేసి అనేక మంది కూడా తక్కువ మొత్తంతో, తక్కువ టైంలోనే భారీ మొత్తాలను సంపాదిస్తున్నారు. అందుకు ఈ వార్తనే ఉదాహరణ అని చెప్పవచ్చు. ఇది అనేక మందికి కూడా అర్థం కాదని, దీని నుంచి పెద్ద ఎత్తున నష్టాలు వస్తాయని పలువురు చెబుతుంటారు. కానీ స్టాక్ మార్కెట్ గురించి సరిగ్గా తెలుసుకుని, దీర్ఘకాలంలో మంచి స్టాక్స్ ఎంపిక చేసుకుని ఇన్వెస్ట్ చేస్తే మాత్రం భారీ లాభాలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఆయా కంపెనీల షేర్స్ కొనుగోలు చేసి కనీసం ఐదేళ్లు లేదా పదేళ్ల వరకు చూస్తే మాత్రం, మీరు చేసిన పెట్టుబడి కంటే రెట్టింపు మొత్తాలను పొందవచ్చని అంటున్నారు. ఇక్కడ కూడా అచ్చం అలాగే జరిగింది. కానీ ఇది ఓ చిన్న కంపెనీ స్టాక్ విషయంలో జరగడం విశేషం. ఎందుకంటే చిన్న కంపెనీల స్టాక్ ఎంపిక చేసుకుని పెట్టుబడులు చేయడం అంత ఈజీ కాదని చెప్పవచ్చు. అలాంటి కంపెనీలను ఎంచుకుని భారీ లాభాలను అందించిన వాటిలో ఇప్పుడు రతి స్టీల్ కూడా చేరింది. ఎందుకంటే ఈ కంపెనీలో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులకు ఇది గత ఐదు సంవత్సరాలలో దాదాపు 650% కంటే ఎక్కువ రాబడిని అందించింది. ఈ క్రమంలో ఈ స్టాక్ అనేక మంది చిన్న పెట్టుబడిదారుల కలలను నిజం చేసింది. ఈ మధ్య కాలంలో ఈ స్టాక్ పనితీరులో భారీ హెచ్చుతగ్గులు కనిపించాయి. ఈ నేపథ్యంలో స్మాల్ క్యాప్ స్టాక్ రతి స్టీల్ షేర్లు సోమవారం 7% కంటే ఎక్కువ పెరిగి రూ.30కి చేరుకున్నాయి. ఈ కంపెనీ స్టాక్ ఏడేళ్ల క్రితం అంటే 2018లో రూ.2గా ఉంది. ఆ సమయంలో ఈ కంపెనీ స్టాక్స్ రెండు లక్షలు కొనుగోలు చేసి, ఇప్పటి వరకు ఉంచిన వారికి మంచి లాభాలు వచ్చాయని చెప్పవచ్చు. అంటే అప్పుడు 4 లక్షల రూపాయలు ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు మాత్రం రూ.56 లక్షలు వచ్చాయని చెప్పవచ్చు. అంటే కేవలం ఏడేళ్లలోనే 15 రెట్ల లాభం వచ్చింది. కనీసం ఐదేళ్లపాటు ఈ కంపెనీలో పెట్టుబడులు ఉంచిన వారికి సైతం మంచి రాబడులు వచ్చాయి. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లో చిన్న కంపెనీల స్టాక్స్ మరోసారి సత్తా ఏంటో నిరూపించాయి.

## జీఆర్‌టీ నుంచి గోల్డెన్ ఎలెవెన్ ఫ్లెక్సీ ప్లాన్

ఆభరణాల రిటైలింగ్ దిగ్గజం జీఆర్‌టీ జువెలర్స్ తమ కస్టమర్ల కోసం గోల్డెన్ ఎలెవెన్ ఫ్లెక్సీ ప్లాన్‌ను ప్రారంభించింది. ఇది 11 నెలల పాటు బంగారంపై పెట్టుబడి పెట్టే ఆకర్షణీయమైన ప్లాన్. కనీస పెట్టుబడి రూ.1000. ఆ పైన ఎంత మొత్తంలో అయినా ఇన్వెస్ట్ చేయవచ్చు. వారు 11 నెలల అనంతరం తమకు ఇష్టమైన ఆభరణాలు కొనుగోలు చేయవచ్చునని జీఆర్‌టీ జువెలర్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇందులో రెండు ఆప్షన్లుంటాయి. ఒకటి బరువు ఆధారిత ప్లాన్ కాగా రెండోది విలువ ఆధారిత ప్లాన్. ఈ రెండింటిలో ఏదో ఒకటి కస్టమర్ ఎంచుకోవచ్చు. 18 శాతం వరకు ఎలాంటి తరుగు వసూలు చేయకపోవడం ఈ ప్లాన్ ప్రత్యేకత. బంగారం, వజ్రాలు, ప్లాటినం, వెండి ఆభరణాలన్నింటికీ ఈ ప్లాన్ వర్తిస్తుంది. బంగారం ధరలు భారీ ఆటుపోట్లకు గురవుతున్న ప్రస్తుత వాతావరణంలో ఇది కస్టమర్ల సొమ్ముకు విలువ చేకూర్చే చక్కని ప్లాన్ అని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ 'ఆనంద్' అనంత పద్మనాభన్ అన్నారు. నెలవారీ వాయిదా ఎంపిక నుంచి ఎప్పటికప్పుడు చెల్లింపులకు సంబంధించిన అలర్ట్‌లు జారీ చేయడం వరకు అన్నింటిలోనూ తమ నిపుణులు కస్టమర్లకు మార్గదర్శకం చేస్తారని చెప్పారు. జన్మదినాలు, ఇతరత్రా వేడుకల సమయంలో కుటుంబ సభ్యులకు ఆకర్షణీయమైన బహుమతులు ప్లాన్ చేసేందుకు ఇది చక్కని అవకాశమని మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ రాధాకృష్ణన్ అన్నారు.

# ప్రధానితో భేటీ కావాలంటే కరోనా టెస్ట్



న్యూఢిల్లీ: దేశంలో కొవిడ్ మహమ్మారి రోజురోజుకూ వ్యాపిస్తోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ అ ధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఓ సూచించినట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన అధికారిక తాజా డేటా ప్రకారం గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో ప్ర స్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7121 కి చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2223 యాక్టివ్ కేసులుండగా, గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థా నాల్లో ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు. కరో నా కొత్త వేరియంట్‌పై భయాందోళనలు అవసరం లేదని, ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల ని అధికారులు సూచించారు. డేటా బోర్డు లో వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశంలో మొత్తం 7121 కేసులు ఉండగా, కేరళలో అత్యధికంగా 2223 కే సులు నమోదయ్యాయి.గుజరాత్ 1223, ఢిల్లీ 757, పశ్చిమబెంగాల్ 747, మహారాష్ట్ర 615, కర్ణాటక 459, ఉత్తరప్రదేశ్ 229, తమిళనాడు 204,రాజస్థాన్138,హ ర్యా నా125,ఏపి72, మధ్యప్రదేశ్ 65, మహారాష్ట్ర 615, ఛత్తీస్‌గఢ్ 48, బీహార్ 4 7 , ఒడిశా41,సిక్కిం,పంజాబ్‌లలో33కేసులు, తెలంగాణ11 పుదుచ్చేరి,ఝార?ండ్ ల్లో చెరో 10కేసులు, జమ్ముకశ్మీర్ 9, అ స్సాం, గోవాల్లో 6, చండీగఢ్ , ఉత్తరాఖండ్ 3, హిమాచల్‌ప్రదేశ్ 2,మణిపుర, త్రిపుర చెరో కేసు నమోదయ్యాయి.


# 'సారీ' చెప్పిన మస్క్

## చాలా దూరం వెళ్లిన ట్రంప్‌పై పెట్టిన పోస్టులు



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై నిన్నటి వరకూ పలు ఆరోపణలు సంధించి ధ్వజమెత్తిన టెస్లా అధినేత ఎలన్ మస్క్ ఇప్పుడు సయోధ్య కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. ట్రంప్‌కు వ్యతిరేకంగా పోస్టులు పెట్టినందుకు విచారం వ్యక్తం చేశారు. 'అవి చాలా దూరం వెళ్లాయి' అని వ్యాఖ్యానించారు. వివాదాస్పద వ్యయ బిల్లుకు అనుకూలంగా ఓటేసే రిపబ్లికన్లను శిక్షిస్తానంటూ మస్క్ చేసిన ప్రకటనపై ట్రంప్ మండిపడ్డారు. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది జరిగిన కొద్ది రోజులకే మస్క్ యూ-టర్న్ తీసుకున్నారు. మస్క్ బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో 'గత వారం అధ్యక్షుడు ట్రంప్ గురించి పెట్టిన కొన్ని పోస్టులపై విచారం వ్యక్తం చేస్తున్నాను. అవి చాలా దూరం వెళ్లాయి' అని తెలిపారు. ట్రంప్, మస్క్ మధ్య సంబంధాలు గత వారం బాగా దెబ్బతిన్నాయి. ఇరువురూ సామాజిక మాధ్యమాల్లో ఒకరిపై ఒకరు ఆరోపణలు, హెచ్చరికలు చేసుకున్నారు. వేగంగా మారిన పరిణామాలపై పరిశీలకులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. లైంగిక ఆరోపణలు ఎదుర్కొని 2019లో జైలులోనే ఆత్మహత్య చేసుకున్న ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఫైల్స్‌లో ట్రంప్ పేరు ఉన్నదని, అందుకే అవి బయటికి రావడం లేదని మస్క్ చేసిన ఆరోపణతో వాతావరణం వేడెక్కింది. మస్క్ ఆరోపణపై ట్రంప్ ఘాటుగానే స్పందించారు. మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ రాకెట్, ఉపగ్రహ కాంట్రాక్టులను రద్దు చేస్తానని హెచ్చరించారు. ఆ తర్వాత మస్క్ తన పోస్ట్‌ను తొలగించిన సంగతి తెలిసిందే.

# తత్కాల్‌కు కొత్త రూల్



న్యూఢిల్లీ: రైల్వే తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి కేంద్రం కొత్త నిబంధనను తీసుకు వచ్చింది. కేవలం ఆధార్ ధ్రువీకరణ ఉన్న వ్యక్తులు మాత్రమే జులై 1నుంచి తత్కాల్ బుక్ చేసుకునేందుకు అవకా శం కల్పించినట్లు రైల్వే శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ మేరకు అన్ని జోన్లకు తాజాగా సర్క్యులర్ జారీ చేసింది. ' ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ / యాప్‌లో ఆధార్ అథంటికేటెడ్ వ్యక్తులకే టికెట్ బుకింగ్ అవకాశం కల్పించాలి' అని ఆ సర్క్యులర్‌లో రైల్వే శాఖ స్పష్టం చేసింది. అలాగే జులై 15నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ బేస్డ్ ఒటిపికూడా తప్పనిసరి చేస్తున్నట్లు కేంద్రం తెలిపింది. రైల్వే శాఖకు చెందిన టికెట్ బు కింగ్ కౌంటర్లు, అధీకృత ఏజెంట్లు తత్కాల్ టికెట్లు బుక్ చేయాలంటే వ్య క్తుల మొబైల్‌కు వచ్చే ఆధార్ ఒటిపిని ఎంటర్ చేయాల్సి ఉంటుందని తన సర్క్యులర్‌లో తెలిపింది.

దీంతో పాటు అధీకృత ఏజెంట్లకు తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు తొలి 30 నిమిషాల పాటు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేసింది. అంటే ఏసీ తరగతులకు ఉదయం 10.30 గంటల త ర్వాత, నాన్ ఏసీ తరగతులకు ఉదయం 11.30 గంటల తర్వాత మా త్రమే టికెట్ బుకింగ్‌కు వెసులుబాటు కల్పించనున్నారు. అనధికారిక టికెట్ బుకింగ్‌లను అడ్డుకోవడానికి గాను రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరో వైపు ఇప్పటిదాకా ట్రైన్ బయలుదేరడానికి నాలుగు గంటలు ముందు మాత్రమే వెయిటింగ్ లిస్టు స్టేటస్ తెలుస్తోం ది. ఇకపై 24 గంటలు ముందే ఈ వివరాలు వెల్లడించడానికి రైల్వే శాఖ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా బికనేర్ డివిజన్‌లో పైలట్ ప్రా జెక్టు చేపట్టినట్లు రైల్వే శాఖ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

# యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్‌ను చంపేస్తాం

యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కు అల్‌ఖైదా అధిపతి నుంచి బెదరింపు సందేశం వచ్చింది. ట్రంప్‌తో పాటు అతని మంత్రివర్గాన్ని హతమర్చుస్తామంటూ అల్‌ఖైదా అధిపతి సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లా హెచ్చరించాడు. గాజాలో పాలస్తీనా వాసులకు.. ఎటువంటి ఆధారం మిగల్చలేదని.. అందుకే ఈ స్థాయిలో దాడులు చేయాలని పిలుపునిచ్చాడు. ఈ మేరకు 34 నిమిషాల వీడియోలో పేర్కొన్నాడు.

గాజాలో జరుగుతున్న మారణహోమానికి ప్రతీకారంగా మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించాడు. 2024, మార్చిలో సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లా అల్‌ఖైదా అధిపతిగా ఎన్నికయ్యాడు. అతడి తలపై అమెరికా 6 మిలియన్ డాలర్ల రివార్డును ప్రకటించింది. అల్‌ఖైదాను ఒసామా బిన్ లాడెన్ స్థాపించాడు. 2009లో ఇది స్థాపించబడింది. యెమెన్‌లో ఉన్న ఒక ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూప్ ఇది. జిహాద్ పేరుతో అల్‌ఖైదా మారణహోమం సృష్టిస్తోంది. అల్ ఖైదా ఉగ్రవాదులు చాలా ప్రమాదకరమైన వాళ్లు. గత కొంతకాలంగా అలఖైదా యెమెన్ నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తోంది. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా అల్ ఖైదా పరిగణించబడింది. అమెరికా, దాని మిత్ర దేశాలను అల్ ఖైదా పదే పదే బెదిరిస్తూ ఉంటుంది. ఇక నిఘా వర్గాలు కూడా అల్ ఖైదా తీరును ఎప్పటికప్పుడు అంచనా వేస్తూనే ఉంటారు.

# అట్టడగు యువత వృద్ధితోనే దేశాభివృద్ధి



న్యూఢిల్లీ : అట్టడుగు వర్గాల యువత అభివృద్ధి చెందనిదే దేశం అభివృద్ధి చెందదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి బుధవారం ఆయన లేఖ రాశారు. వారి కోసం ఏర్పాటుచేసిన రెసిడెన్షియల్ హాస్టళ్ల పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల ఆలస్యం కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దీని కారణంగా 90 శాతం విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. తాను బీహార్‌లోని దర్భాంగాలో అంబేద్కర్ హాస్టల్‌ను సందర్శించినప్పుడు అక్కడి విద్యార్థులు తనతో పలు విషయాలను పంచుకున్నారన్నారు. ఆరుగురు విద్యార్థులు ఒకే గదిని పంచుకోవాల్సి వస్తోందని, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షితం లేని తాగునీరు, మెస్ సౌకర్యాల కొరత, లైబ్రరీలు, ఇంటర్నెట్ లేకపోవడంపై విద్యార్థులు ఫిర్యాదు చేశారని అన్నారు. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఆలస్యం, వైఫల్యాలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బీహార్‌లో స్కాలర్‌షిప్ పోర్టల్ మూడు సంవత్సరాలుగా పనిచేయడం లేదని, 2021-22లో ఏ విద్యార్థికీ స్కాలర్‌షిప్ అందలేదని పేర్కొన్నారు. అలాగే స్కాలర్‌షిప్‌లు పొందిన దళిత విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని అన్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో 1.36 లక్షల విద్యార్థులు లబ్ధిపొందగా, 2024 ఆర్థిక సంవత్సరంలో 69 వేల మంది పొందారని పేర్కొన్నారు. ఈ సంఖ్య దాదాపు సగానికి పడిపోయిందని అన్నారు. దేశవ్యాప్తంగా పరిస్థితి ఇలానే ఉందని తెలిపారు. ఈ వైఫల్యాలను సరిచేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి హాస్టల్‌ను ఆడిట్ చేయాలని, లోపాలను పరిష్కరించడానికి తగిన నిధులను కేటాయించాలని సూచించారు. సకాలంలో పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, స్కాలర్‌షిప్ మొత్తాలను పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విధానాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు.

# రష్యా-ఉక్రెయిన్ మధ్య కీలక పరిణామం

రష్యా-ఉక్రెయిన్ మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్తాంబుల్ వేదికగా జరిగిన శాంతి చర్చలు ఫలించడంతో 25 ఏళ్లలోపు రష్యా-ఉక్రెయిన్‌కు చెందిన ఖైదీలను మార్పిడి చేసుకున్నాయి. దీంతో యుద్ధ ఖైదీల ముఖాల్లో ఆనందం వెల్లువిరిసింది. వీళ్లంతా యుద్ధం ప్రారంభం నుంచి ఉన్న ఖైదీలుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఒక రహస్య ప్రదేశంలో ఈ ఖైదీల మార్పిడి జరిగినట్లుగా సమాచారం. రెండు దేశాల మధ్య గత నాలుగేళ్ల నుంచి భీకర యుద్ధం సాగుతోంది. మరోసారి ఇస్తాంబుల్ వేదికగా శాంతి చర్చలకు సిద్ధపడుతుండగా అకస్మాత్తుగా ఉక్రెయిన్.. రష్యాపై డ్రోన్ దాడులు చేసింది.

దీంతో రష్యా వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇలాంటి తరుణంలో రెండు దేశాల మధ్య యుద్ధ ఖైదీల మార్పు శుభ పరిమాణం.

# అతివేగంతో ఢీకొట్టిన స్కార్పియో.. మహిళ కానిస్టేబుల్ మృతి

పట్నా: నిర్లక్ష్యంగా, అతి వేగంగా కారు నడిపిన ఓ డ్రైవర్ ఓ ప్రాణం పోవడానికి కారణం అయ్యాడు. బిహార్ రాజధాని పట్నాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ కానిస్టేబుల్ మృతి చెందారు. శ్రీకృష్ణపురి ప్రాంతం సమీపంలోని అటల్ పాత్‌పై ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అటల్ పాత్‌పై వెళ్తున్న వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఓ మహిళ కానిస్టేబుల్‌తో కూడిన బృందం ఒక కారును తనిఖీ చేస్తుండగా.. అతి వేగంగా వచ్చిన స్కార్పియో కారు.. పోలీసులు తనిఖీ చేస్తున్న వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. గాయపడిన సిబ్బందిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మహిళ కానిస్టేబుల్ మృతి చెందారు. మిగిత ఇద్దరి పరిస్థితి స్థిరంగా ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ పరార్ అయ్యాడు. వాహనంలో ఉన్న మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న డ్రైవర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఆపిల్ స్టోర్‌లో చోరీ



ఓవైపు ట్రంప్ చర్యలతో లాస్ ఏంజెల్స్ అట్టుడుకుతుండా..మరోవైపు స్థానికంగా ఉన్న ఆపిల్ స్టోర్‌లో పలువురు చోరీ చేశారు. సందట్లో సండేమియాలాగా అందినకాడికి ఆపిల్ ఫోన్లను దోచుకెళ్లారు. సోమవారం రాత్రి డౌన్?టౌన్ లాస్ ఏంజెల్స్ ప్రాంతంలో ఉన్న యాపిల్ స్టోర్‌లోకి ఆందోళనకారుల ముసుగులో కొందరు మాస్క్ ధరించి చొరబడ్డారు. యాపిల్ స్టోర్‌ను కర్రలు, రాళ్లతో ధ్వంసం చేసి లోపలికి వెళ్లి యాపిల్ ఐ ఫోన్లు, యాపిల్ వాచ్‌లు, ఇతర యాపిల్ ప్రొడక్ట్స్‌ను దోచుకుని అక్కడ నుంచి ఉడాయించారు. ఈ లూటీకి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అక్రమ వలసదారుల ఏరివేత కోసం అమెరికా సర్కారు తీసుకుంటున్న బలవంతపు చర్యలకు వ్యతిరేకంగా లాస్‌ఏంజెల్స్ లో చెలరేగిన ఆగ్రహ జ్వాలలు, ఆందోళనలూ ఐదో రోజుకు చేరుకున్నాయి. నాలుగో రోజూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ క్రమంలో నిరసనలను నియంత్రించేందుకు ప్రెసిడెంట్ డొనాల్డ్?ట్రంప్?మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరో 2 వేల మంది నేషనల్ గార్ట్స్?ను లాస్ ఏంజెల్స్?కు పంపాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

# త్రిపురలో దారుణం.. ఐస్‌క్రీమ్ ఫ్రీజర్‌లో డెడ్‌బాడీ



త్రిపుర రాజధాని అగర్తాలాలోని ఇంద్రానగర్ ప్రాంతానికి చెందిన ఒక యువకుడి మిస్సింగ్‌ను పోలీసులు ఛేదించారు. యువకుడిని చంపి ఐస్‌క్రీమ్ ఫ్రీజర్‌లో దాచినట్లు గుర్తించారు. ఈ ఘటనపై అక్కడి పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం.. ముగ్గురి మధ్య నడిచిన ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు కారణమని, వారి మొబైల్ మెసేజ్‌ల ఆధారంగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. అగర్తల స్మార్ట్ సిటీ మిషన్ ప్రాజెక్ట్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న సరిఫుల్ ఇస్లాం(20) పని చేస్తున్నారు. ఈ యువకుడు, దిబాకర్ సాహా(28) అనే వైద్యుడు మరో మహిళ మధ్య నడిచిన ట్రయాంగిల్ లవ్‌స్టోరీ ఈ హత్యకు దారితీసిందన్నారు. హత్య కేసులో ఆ డాక్టర్, అతని తల్లిదండ్రులతో సహా ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. జూన్ 8న సాయంత్రం డాక్టర్ దిబాకర్ సాహా.. సరిఫుల్‌ను సౌత్ ఇంద్రానగర్ కబర్‌ఖలా ప్రాంతానికి రమ్మని పిలిచాడు. అక్కడి జోరుదీప్ దాస్(20) ఇంటిలో బహుమతి ఇస్తానని చెప్పాడు. అతని మాట మేరకు సరిఫుల్ అక్కడకు రాగానే దిబాకర్, అతని స్నేహితులు అనిమేష్ యాదవ్(21) నబనితా దాస్(25) అతనిపై దాడి చేసి.. హత్య చేశారు. తరువాత మృతదేహాన్ని ఒక ట్రాలీ బ్యాగ్‌లో ప్యాక్ చేసి పోలీసులు తెలిపారు. మర్నాటి ఉదయం దిబాకర్‌తో పాటు అతని తల్లిదండ్రులు దీపక్, దేబికా సాహాలు గండచెర్రా నుండి అగర్తలాకు మతదేహం ఉన్న ట్రాలీ బ్యాగ్‌ను తీసుకెళ్లారు. తరువాత శవాన్ని గండచెర్రా మార్కెట్‌లోని వారి దుకాణంలోగల ఐస్ క్రీం ఫ్రీజర్‌లో దాచారు. ఈ కేసును పోలీసులు రోజుల వ్యవధిలో ఛేదించారు. మంగళవారం రాత్రి ఆరుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు బుధవారం మధ్యాహ్నం సరిఫుల్ ఇస్లాం మతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారందరినీ గురువారం కోర్టు ముందు హాజరుపరచనున్నారు.

# రాజా రఘువంశీ హత్య కేసు..

## తన ప్రమేయాన్నిఅంగీకరించిన సోనమ్

మేఘాలయ లో హనీమూన్ సందర్భంగా రాజా రఘువంశీ హత్యలో తన పాత్రను అతడి భార్య సోనమ్ అంగీకరించిందని పోలీసువర్గాలు తెలిపాయి. వీరి వివాహం జరిగి సరిగ్గా నెల్లాళ్ల తర్వాత మేఘాలయ స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీమ్ విచారణ సందర్భంగా సోనమ్ తన పాత్రను ఒప్పుకున్నదని, పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేసి టేప్ చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. భారత చట్టం ప్రకారం హత్యచేసినట్లు ఆమె పోలీసుల ముందు ఒప్పుకున్నా అది చెల్లదు. అలాంటి ప్రకటనను మెజిస్ట్రేట్ ముందు నమోదు చేయాలి.ఈ వారం ప్రారంభంలో సోనమ్‌ను, ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహాను అరెస్ట్ చేసిన తర్వాత అతడు తన నేరాన్ని ఒప్పుకున్నాడు. కుష్వాహా సోనమ్ కుటుంబం వ్యాపారంలో పనిచేశాడు. రాజాతో అమె వివాహానికి ముందు, తర్వాత కూడా ఆమెతో ప్రేమబంధాన్ని కొనసాగించాడనే ఆరోపణలు ఉన్నాయి. రాజా రఘువంశీ, సోనమ్ వివాహం మే 11న ఇండోర్ లో జరిగింది. పదిరోజుల తర్వాత వారు హనీమూన్ కోసం మేఘాలయకు బయలుదేరారు. మే21న జంట షిల్లాంగ్ చేరి బాలాజీ గెస్ట్ హౌస్ లో బస చేశారు. మే 22న కీటింగ్ రోడ్డు నుంచి స్కూటీ అద్దెకు తీసుకుని చిరపుంజి లోని సోహ్రాకు బయలుదేరి వెళ్లారు. మే 23న నోంగ్రియాట్ గ్రామం సమీపంలో వారు చివరి సారిగా ట్రెక్కింగ్ చేస్తూ స్థానిక గైడ్ కు కన్పించారు. అదేరోజు నుంచి వారు ఇద్దరూ కనిపించకుండా పోయారు. మే 24న సోహ్రారిమ్ గ్రామంలో రోడ్డు పక్క పడి ఉన్న స్కూటీని కనుగొన్నారు. జూన్ 2న తూర్పు ఖాసీ కొండలలోని ఓ లోయలో రాజా మృతదేహం కన్పించింది. జూన్ 8న సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ లోని ఘాజీపూర్ లో కనుగొన్నారు.ఆమె స్థానిక పోలీసుల ఎదుట లొంగిపోయింది. తర్వాత ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. రఘువంశీ హత్యకేసులో సోనమ్ తో పాటు ఇతర నిందితులను షిల్లాంగ్ లోని సదర్ పోలీసు స్టేషన్ లో మేఘాలయ సిట్ విచారించింది. ఐదుగురు నిందితులను తర్వాత కోర్టుముందు హాజరు పరుస్తారు.

## తన పోస్టులపై ఎలాన్ మస్క్ పశ్చాత్తాపం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య తలెత్తిన విషయం తెలిసిందే. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ రూపొందించిన 'బిగ్ బ్యూటీఫుల్' బిల్లును మస్క్ వ్యతిరేకించడంతో ఇద్దరి మధ్య గొడవ మొదలైంది. మస్క్ కొత్త పార్టీ పెడతారనే ప్రచారం కూడా జోరుగా జరిగింది. మస్క్‌పై చర్యలు తప్పవనే ధోరణిలో ట్రంప్ హెచ్చరికల వరకూ పరిస్థితి వెళ్లింది. ఇలాంటి సమయంలో ట్రంప్‌పై సోషల్ మీడియా పోస్టుల్లో తాను చేసిన ఆరోపణలపై మస్క్ తాజాగా పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. తన సోషల్ మీడియా పోస్టులు చాలా దూరం వెళ్లాయంటూ విచారం వ్యక్తం చేసారు.

# ఈ తప్పులు చేస్తున్నారా..?

# అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా – ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం – తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ అంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి



ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు.

ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్ఫారిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో టు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం – మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు, మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి.




# ఈ ఆహారాలు గుండెకు ముప్పు..

# ఎంత ఇష్టమైనా సరే వీటిని తినకండి..!

ప్రస్తుత రోజుల్లో గుండె జబ్బులు చాలా మందిని బాధిస్తున్నాయి. ముఖ్యంగా యువతలో కూడా ఈ రోగాల ప్రభావం పెరుగుతోంది. జీవనశైలిలో మార్పులు, ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం, తక్కువ నిద్ర, ఎక్కువ కొవ్వు, చక్కెర కలిగిన ఆహారాలు ఎక్కువగా తినడం దీనికి కారణాలు. కొత్త అధ్యయనాల ప్రకారం.. భారతదేశంలో చనిపోయే ప్రతి నలుగురిలో ఒకరికి గుండె సంబంధిత సమస్యలున్నాయి. అంతేకాక ప్రపంచంలోని గుండె జబ్బుల బాధితులలో 40 శాతం మంది భారతీయులే ఉండటం ఆందోళన కలిగిస్తుంది. ఈ పరిస్థితిలో గుండెను ఆరోగ్యంగా ఉంచాలంటే కొన్ని ఆహార పదార్థాలను పూర్తిగా మానేయాలి లేదా తక్కువగా తీసుకోవాలి. ఇప్పుడు అలాంటి ఆరు ముఖ్యమైన ఆహారాల గురించి తెలుసుకుందాం. ఫ్రెంచ్ ఫ్రైస్.. ఎక్కువ వేడి నూనెలో వేయించి తయారు చేసే బంగాళదుంపలు రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. ఇవి ఎక్కువగా ఉప్పు, కొవ్వుతో ఉండటంతో గుండెకు భారం పెరుగుతుంది. తరచుగా తినడం గుండెకు ముప్పు. ఐస్ క్రీమ్ లో అధికంగా సాచురేటెడ్ ఫ్యాట్, షుగర్ ఉంటాయి. దీన్ని తరచుగా తీసుకోవడం శరీర బరువును పెంచుతుంది. గుండెపోటుకు అవకాశం కలిగిస్తుంది. పిజ్జాలో ఉండే చీజ్, మాంసాహారం, ప్రాసెస్డ్ పదార్థాలు ఇవన్నీ అధిక కొవ్వును కలిగి ఉంటాయి. వీటిని తరచుగా తినడం గుండెకు మంచిది కాదు. అప్పుడప్పుడు తినడం పర్లేదు కానీ.. అలవాటుగా మార్చుకుంటే ప్రమాదమే. కూల్ డ్రింక్స్ లో ఉండే అధిక షుగర్, కార్బొనేటెడ్ పదార్థాలు శరీరాన్ని నీరసం చేయడమే కాకుండా.. ఇన్సులిన్ స్థాయిని పెంచి జీవక్రియను దెబ్బతీస్తాయి. వీటికి బదులుగా తాజా పండ్లరసాలు, నిమ్మకాయ నీరు తీసుకోవడం మంచిది. సాధారణంగా బేకన్, సాసేజ్‌లు లాంటి ప్రాసెస్డ్ మీట్ లు గుండెకు మంచివి కావు. రెగ్యులర్ గా వీటిని తీసుకోవడం గుండె జబ్బుల భయాన్ని పెంచుతుంది. ఇప్పటికే గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు వీటిని పూర్తిగా మానేయాలి. చికెన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నది నిజమే.. కానీ దీన్ని నూనెలో వేయించి తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని ఫలితంగా రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోతుంది. డీప్ ఫ్రై చేసేది కాకుండా గ్రిల్ చేసి తినడమే ఉత్తమం. గుండె ఆరోగ్యం మన జీవితంపై ప్రభావం చూపే అత్యంత ముఖ్యమైన అంశం. సరైన ఆహారంతో పాటు వ్యాయామం, నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటి విషయాలపై శ్రద్ధ పెడితే మనం గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పై ఆహారాలను తక్కువగా తీసుకోవడం లేదా పూర్తిగా మానేయడం ద్వారా మీ ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపవచ్చు

# స్లీప్ బ్యాంకింగ్ అంటే ఏంటి..?



ఎప్పుడైనా ఒక రాత్రి నిద్ర సరిగా లేకపోవడంతో మరుసటి రోజు మొత్తం అలసటగా గడిపిన అనుభవం మీకు ఎప్పుడైనా ఉందా..? లేదా బిజీ షెడ్యూల్ ముందు ఒత్తిడితో నిద్ర పట్టక మనసులో ఆందోళనతో బాధపడ్డారా..? ఇలాంటి సందర్భాల్లో స్లీప్ బ్యాంకింగ్ అనే కొత్త నిద్ర వ్యూహం చాలా ఉపయోగపడుతుంది. ఇది తాజాగా ప్రాచుర్యం పొందుతున్న ఆరోగ్యకరమైన విధానం. ముందుగా సరిపడినంత నిద్రపోవడం ద్వారా తర్వాత వచ్చే నిద్రలేమి వల్ల కలిగే దుష్పరిణామాలను తగ్గించుకోవచ్చు. స్లీప్ బ్యాంకింగ్ ఏంటంటే.. ఇది ఒక విధమైన ముందస్తు జాగ్రత్త చర్య. మనం ముందుగా కొన్ని రోజులు ఎక్కువ నిద్ర తీసుకుని.. రాబోయే నిద్రలేమి పరిస్థితులను తేలికగా ఎదుర్కోవడమే స్లీప్ బ్యాంకింగ్. పరీక్షల సమయం, ప్రాజెక్ట్ డెడ్ లైన్లు, అంతర్జాతీయ ప్రయాణాలు వంటివి నిద్రకు విఘాతం కలిగించే అవకాశం ఉంటుంది. అలాంటి సమయాల్లో శరీరానికి, మనసుకు ముందుగానే విశ్రాంతి ఇవ్వడం ద్వారా ఆ ఒత్తిడిని సులభంగా ఎదుర్కోవచ్చు. ఈ విధానం శారీరకంగా, మానసికంగా చురుకుగా ఉండటానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఇది ముఖ్యంగా ఆందోళనలకు లోనయ్యే వారికి చాలా మేలు చేస్తుంది.

ముందుగానే విశ్రాంతిగా ఉన్న శరీరం, మనస్సు ఒత్తిడిని తేలికగా తట్టుకోగలుగుతుంది. ఇది ఎలా పని చేస్తుంది.. స్లీప్ బ్యాంకింగ్ ను మీరు డబ్బు పొదుపులా భావించవచ్చు. అవసరానికి ముందే నిద్రగా ఒక జమా చేసుకుంటారు. ఆ నిద్ర మీ శరీరానికి నిల్వ శక్తిలా పని చేస్తుంది. ఇది ఊహాగానంగా కాదు.. శాస్త్రీయంగా నమ్మదగిన విధానమే. స్లీప్ బ్యాంకింగ్ ఎలా పాటించాలి.. ఈ పద్ధతిని పాటించాలంటే ముందుగానే సరైన ప్రణాళిక వేసుకోవాలి. ఉదాహరణకు ఒక బిజీ వారం రానుందని తెలిసినప్పటి నుంచే ముందస్తుగా సిద్ధం కావాలి. అందుకోసం వచ్చే 3 నుంచి 4 రోజులు ప్రతి రాత్రి సాధారణ నిద్రకు గంట పాటు అదనంగా నిద్రించండి. అంటే సాధారణంగా 7 గంటలు నిద్రపోతే ఆ రోజుల్లో 8 గంటలు నిద్రించేలా చూడండి. ఇలా చేస్తే రానున్న అలసటభరితమైన రోజుల్లో నిద్రలేమి వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. మీ శరీరానికి కావాల్సిన శక్తిని ముందుగానే అందించినట్లవుతుంది. నిద్ర ఎక్కువగా తీసుకుంటున్నప్పటికీ.. నాణ్యతగల నిద్రకే ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రతి రోజు ఒకే సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేసుకోండి. నిద్రగది చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూసుకోవాలి. రాత్రి సమయంలో కాఫీ లేదా మసాలా భోజనాలను మానేయడం మంచిది. నిద్రకు ముందు పుస్తకాలు చదవడం లేదా ప్రశాంతంగా మాట్లాడటం లాంటి శరీరం, మనసు రిలాక్స్ అయ్యే అలవాట్లను పాటించండి. అలాగే చిన్న నిద్రలు 15 నుంచి 30 నిమిషాలు శరీరానికి తాత్కాలిక ఉల్లాసాన్ని ఇవ్వగలవు. అయితే ఇవి రాత్రి నిద్రకు ప్రత్యామ్నాయంగా తీసుకోవద్దు. ఎక్కువ అలసటగా ఉన్నపుడే ఈ న్యాప్ లను ఉపయోగించాలి. స్లీప్ బ్యాంకింగ్ అనేది సోమరితనం కాదు.. ఇది శరీరం మెదడు రెండింటికీ ముందుగానే సపోర్ట్ ఇచ్చే తెలివైన పద్ధతి.

ఇది శాస్త్రీయంగా నమ్మదగిన పద్ధతిగా గుర్తింపు పొందుతోంది. మీరు ముందే నిద్రకు ప్రాధాన్యతనిస్తే.. రానున్న ఒత్తిడిని తేలికగా ఎదుర్కొనవచ్చు. ఈ అలవాటును రోజువారీ జీవితంలో భాగంగా చేసుకుంటే.. నిద్ర సంబంధిత సమస్యలు తగ్గి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు.

# మైగ్రేన్ నొప్పిని తగ్గించే సింపుల్ చిట్కాలు..

అయితే, ఎక్కువ కెఫిన్ తలనొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. బెల్లం పాలు తాగడం ద్వారా కూడా నొప్పి తగ్గుతుంది. మైగ్రేన్ తీవ్రంగా ఉన్నపుడు వేడి పాలలో కొద్దిగా బెల్లం వేసి తాగితే మంచి ఫలితం ఉంటుంది. ప్రశాంత వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడం వల్ల నొప్పి తగ్గుతుంది. అదేవిధంగా, యోగా, ధ్యానం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మైగ్రేన్ తలనొప్పిని తగ్గించడానికి కొన్ని ఇంటి నివారణలు అద్భుతంగా పనిచేస్తాయి. ఇలాంటి తలనొప్పి ఎక్కువగా డీహైడ్రేషన్ వల్లే వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

అందువల్ల, తలనొప్పి వచ్చినప్పుడు పుష్కలంగా నీరు త్రాగటం చాలా ముఖ్యం అంటున్నారు నిపుణులు. ఇందుకోసం తలకు కోల్డ్ కంప్రెస్ వేయడం వల్ల రక్త నాళాలు సంకోచించి నొప్పి తగ్గుతుంది. మెడ వెనుక భాగంలో వెచ్చని కంప్రెస్‌ను వర్తింపజేయడం వల్ల కండరాలు సడలించబడతాయి మరియు నొప్పి తగ్గుతుంది. తలనొప్పిని తగ్గించటంలో అల్లం



బెస్ట్ రెమిడీగా పనిచేస్తుంది. అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది వికారం, నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం టీ లేదా అల్లం ముక్క నమలడం వల్ల ఉపశమనం లభిస్తుంది. లావెండర్ ఆయిల్ వాసన చూడటం లేదా తలకు మసాజ్ చేయడం వల్ల నొప్పి తగ్గుతుంది. నుదురు, మెడపై పుదీనా నూనెను మసాజ్ చేయడం వల్ల నొప్పి తగ్గుతుంది. మెగ్నీషియం లోపం వల్ల మైగ్రేన్లు వస్తాయి. కాబట్టి, మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం మంచిది. మైగ్రేన్ సమస్య ఉన్నవారు చల్లటి ఆహారాలు, డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిని తీసుకోవడం వల్ల కూడా మైగ్రేన్ సమస్య తీవ్రమవుతుంది. కొద్ది మొత్తంలో కెఫిన్ మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే, ఎక్కువ కెఫిన్ తలనొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. బెల్లం పాలు తాగడం ద్వారా కూడా నొప్పి తగ్గుతుంది. మైగ్రేన్ తీవ్రంగా ఉన్నపుడు వేడి పాలలో కొద్దిగా బెల్లం వేసి తాగితే మంచి ఫలితం ఉంటుంది. ప్రశాంత వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడం వల్ల నొప్పి తగ్గుతుంది. అదేవిధంగా, యోగా, ధ్యానం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.

# సర్వరోగాలకు దివ్యౌషధం ఈ ఆకు..!

తమలపాకు.. దాదాపు అందరికీ తెలుసు.. ప్రతి పండుగ, పూజ, పెళ్లి వంటి అనేక శుభసందర్భాల్లో తమలపాకును తప్పక ఉపయోగిస్తుంటారు. అలాగే, చాలా మందికి పాన్ తినే అలవాటు ఉంటుంది. కానీ, తమలపాకు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా తక్కువ మందికి తెలిసి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకుపచ్చ తమలపాకులో దాగివున్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఖచ్చితంగా షాక్ అవుతారని నిపుణులు చెబుతున్నారు.ఆయుర్వేద వైద్యంలో వందల ఏళ్లుగా తమలపాకును ఔషధంగా వాడుతున్నారు. తాజా తమలపాకులో ఖనిజాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా కలిగి ఉంటుంది. ముఖ్యంగా తమలపాకులో క్యాల్షియం, విటమిన్ జ, విటమిన్ దీ3, విటమిన్ దీ2, కెరోటిన్, క్లోరోఫిల్, టానిన్లు, యాంటీసెప్టిక్ గుణాలు వంటివి శరీరాన్ని రక్షణ కలిగించే ప్రధాన మూలకాలుగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇన్ని ఔషధ నిలువలు కలిగిన ఈ తమలపాకును ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం జీర్ణవ్యవస్థ శక్తివంతంగా పనిచేస్తుంది. గ్యాస్, అజీర్తి, అంటా యాసిడిటీ సమస్యలు తగ్గుతాయి. శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి తమలపాకు చక్కటి ఔషధంగా పనిచేస్తుంది. తమలపాకుతో తయారుచేసిన కషాయం లేదంటే, తమలపాకు ఆకుల్ని తేనెతో కలిపి తీసుకుంటే దగ్గు, జలుబు త్వరగా తగ్గుతుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా పిల్లలకు జలుబు, దగ్గు సమయంలో వాడినట్టయితే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మంచి ఉపశమనం కలిగిస్తుంది.



భోజనం చేసిన తరువాత తమలపాకును గుల్కంద్, సోంపుతో కలిపి తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. నోటి దుర్వాసన పోతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్లో ఉంటాయి. నోటి పూత, చిగుళ్ల బ్లీడింగ్ వంటి సమస్యలు తగ్గిపోతాయి. తమలపాకు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

తమలపాకులో ఉండే యాంటీసెప్టిక్ గుణాలు శరీరాన్ని వైరస్‌లు, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు నుంచి రక్షిస్తాయి. తమలపాకును చిన్న చిన్న గాయాలు, పుండు వంటి చర్మ సమస్యల రుద్దినా కూడా అవి త్వరగా మానిపోతాయి. తమలపాకుతో మరిగిన నీటిని చర్మానికి రాసినా, లేదంటే, ఆ నీటితో మొఖం కడిగితే చర్మ రుగ్మతలు, చర్మ దురద, అలర్జీలు తగ్గుతాయి.

# ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్...!

కూరగాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో బ్రోకలీ ఒకటి.. ఇది క్యాబేజీ కుటుంబానికి చెందినది.. ఇవి మార్కెట్‌లో రకరకాల రంగుల్లో ముఖ్యంగా గ్రీన్, పర్పుల్ కలర్లతో లభిస్తాయి. ఈ కలర్‌ఫుల్ బ్రోకలిలో ఎన్నో పోషకాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని మనం అనేక రకాలుగా తీసుకోవచ్చు. మంచి ఆరోగ్యం కోసం మన రోజు వారి ఆహారంలో అన్ని రకాల పండ్లు, కూరగాయలు, ఆకు కూరలను తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే, కూరగాయల విషయానికి వస్తే.. కూరగాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో బ్రోకలీ ఒకటి.. ఇది క్యాబేజీ కుటుంబానికి చెందినది.. ఇవి మార్కెట్‌లో రకరకాల రంగుల్లో ముఖ్యంగా గ్రీన్, పర్పుల్ కలర్లతో లభిస్తాయి. ఈ కలర్‌ఫుల్ బ్రోకలిలో ఎన్నో పోషకాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని మనం అనేక రకాలుగా తీసుకోవచ్చు. బ్రోకలి జీర్ణ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కడుపులో మంచి బ్యాక్టీరియా పెరగడానికి ఇది సహాయపడుతుంది. అంతేకాదు కొన్ని రకాల క్యాన్సర్ వ్యాధులకు ఇది వ్యతిరేకంగా పోరాడుతుంది. బ్రోకోలిలో విటమిన్ కే, క్యాల్షియం ఉంటుంది. ఇది ఎముకలను బలం పరుస్తుంది. అంతేకాదు వయస్సురీత్యా వచ్చే ఆస్టియోపోరోసిస్ నుంచి ఇది దూరంగా ఉంచుతుంది. బ్రకోలీలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ సి, బీటా కెరోటిన్ ఉంటాయి.

ఇవన్నీ హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడతాయి. చర్మ ఆరోగ్యానికి బ్రోకలీ నుండి యాంటీ ఆక్సిడెంట్లు తోడ్పడతాయి. ఫ్రీ రాడికల్ డామేజ్ కాకుండా చర్మాన్ని నిత్య యవ్వనంగా ఉంచుతాయి. బ్రోకోలి నొప్పుల సమస్యను కూడా తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులకు కూడా దూరంగా ఉంచుతుంది. బ్రోకోలి రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల కాలేయం కూడా క్లీన్ అయిపోతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది.

# ప్రభాస్ ఫౌజీ షూట్‌లో జాయిన్ అయిన పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ అభిమానుల కోసం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడనే సంగతి తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న 'ఫౌజీ%- ఒకటి. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ కొనసాగుతోంది. కాగా ఈ మూవీ నుంచి అదిరిపోయే క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఇందులో టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో నటిస్తుండగా.. రాహుల్ రవీంద్రన్ ఫౌజీ షూటింగ్ సెట్స్‌లో జాయిన్ అయ్యాడు. అయితే ఫౌజీలో రాహుల్ రవీంద్రన్ ఎలాంటి పాత్రలో నటించబోతున్నాడన్నది మాత్రం సస్పెన్స్‌గా మారింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సైనికుడిగా కనిపించ నున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఫౌజీ స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో ఉండనుందని.. ఇందులో ప్రభాస్ బ్రిటీష్‌వారి సైనికుడిగా కనిపించనున్నాడని వార్తలు చక్కర్లు కొడుతుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రభాస్ మరోవైపు మారుతి డైరెక్షన్‌లో రాజాసా బ్ చేస్తున్నాడని తెలిసిందే.





# మాట పోయి మనిషి బతికినా.. పోయినట్టే లెక్క'

టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం తమ్ముడు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ హీరోయిన్లుగా నటించారు. ఈ మూవీ ద్వారా లయ టాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇస్తోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. బ్యాంగర్ ఫ్రమ్ తమ్ముడు పేరుతో రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ చూస్తే అక్క కోసం తమ్ముడు చేసే పోరాటం నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ట్రైలర్ చివర్లో వచ్చే 'మాట పోయి మనిషి బతికినా.. మనిషి పోయినట్టే లెక్క.. మాట బతికి మనిషి పోతే.. మనిషి బతికున్నట్లే లెక్క' అనే డైలాగ్ ఆడియన్స్‌లో అంచనాలు పెంచుతోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూలై 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.

# అక్కడ 'డా డా'.. ఇక్కడ 'పా పా'

తమిళ, మలయాళ, కన్నడ చిత్రాలకు తెలుగులో మంచి ఆదరణ ఉంది. అందుకే అక్కడ హిట్టయిన చిత్రాలన్నీ తెలుగులోనూ రలీజ్ అవుతుంటాయి. అలా తెలుగులో రిలీజ్ కాబోతున్న తమిళ బ్లాక్ బస్టర్ చిత్రమే డాడా. కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన ఈ చిత్రం తమిళ్‌లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో పాపా పేరుతో రిలీజ్ కాబోతుంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. "పా పా" చిత్రాన్ని జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 13న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం ఈ చిత్రం ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు ఎ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఎ. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ – ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి కోరుకుంటున్నాను' అన్నారు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ –బడ్జెట్ లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. "డా డా " సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగులో "పా పా" పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగున్నాయి, ట్రైలర్ ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోట గారికి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా' అన్నారు.



# శారీలో తళుక్కుమన్న సమంత..



# సర్పంచ్ ఎన్నికలపై క్లారిటీ ఇచ్చిన మంత్రి సీతక్క

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేని ప్రస్తుత పరిస్థితుల్లో.. ఈ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. స్థానిక సంస్థల ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని.. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని.. అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె సూచించారు.ఎన్నికల సంకేతాలు.. మంత్రుల సన్నద్ధత. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయా జిల్లాల నేతలకు పరోక్షంగా సూచించినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు, అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగానే గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ప్రత్యేక దృష్టి సారించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు వంటి కీలక మంత్రులు పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే, లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల ప్రస్తావన పెరుగుతుండటంతో, ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ వెలువడనుందనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది.ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తన కసరత్తును వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొంటోంది. కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కూడా ఎన్నికల సంఘం అధికారులను ఆదేశిస్తోంది.గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామీణ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయి. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకొని, గ్రామ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తారు. అయితే.. ఈ ఎన్నికల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకం. ఇటీవల పంచాయతీ కార్యదర్శులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం సామూహిక సెలవులకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, వారి నిరసన ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఈ సవాళ్లను అధిగమించి సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టును నిర్దేశిస్తాయి.

# రెండు రోజుల్లో అకౌంట్లోకి డబ్బులు జమ.. !

తెలంగాణ రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం కీలక శుభవార్తను అందించింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం రెండు, మూడు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి సీతక్క తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది రైతులకు, ముఖ్యంగా వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్న తరుణంలో, ఎంతో ఆర్థిక తోడ్పాటును అందిస్తుంది. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం చూపుతున్న చొరవకు ఇది నిదర్శనం. వారంలోగా రైతుభరోసా నిధుల పెండింగ్ డబ్బులను క్లియర్ చేయనున్నట్లు తెలుస్తోంది. రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూనే.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కూడా పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలోనే, రాష్ట్ర మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికలను జూలై నెలలో నిర్వహించబోతున్నామని.. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని స్పష్టం చేశారు. ముందుగా సర్పంచ్ ఎన్నికలు తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగానే.. రైతుభరోసా నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.రైతు భరోసా పథకం అనేది తెలంగాణలో పంట పెట్టుబడి సాయంగా రైతులను ఆదుకునే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక ముఖ్యమైన కార్యక్రమం. గతంలో ఉన్న 'రైతు బంధు' పథకం స్థానంలో దీనిని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి ఎకరానికి రూ. 12,000 ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ మొత్తం ఖరీఫ్ , రబీ సీజన్లకు గాను ఒక్కో విడతలో రూ. 6,000 చొప్పున పంపిణీ చేయబడుతుంది. ఈ నిధులు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చులు వంటి పంట పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ఉపయోగపడతాయి. రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా డబ్బు జమ చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.గత కొన్ని నెలలుగా.. ఈ నిధుల విడుదల ఆలస్యం కావడంపై రైతన్నల్లో కొంత అసంతృప్తి నెలకొంది. అయితే, నూతన ప్రభుత్వం గత ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులను సమీక్షించి, రుణ భారం నుంచి బయటపడిన తర్వాత ఈ నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు నిధుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారు.. తద్వారా సాగు ప్రారంభానికి ముందే రైతన్నలకు పెట్టుబడి అందుబాటులోకి వస్తుంది. గత సీజన్ కు సంబంధించి 21 వేల కోట్లు రైతు బంధు(రైతుభరోసా) కింద ఇచ్చినట్లు ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు.

# ట్రైన్ రాకపోకల్లో కీలక మార్పులు..




నిత్యం రద్దీగా ఉండే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దేశంలోని అనేక ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేసే ఒక ముఖ్యమైన కేంద్రం. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి తమ గమ్యస్థానాలకు చేరుకుంటారు. అయితే.. రైళ్ల రాకపోకలు, వివిధ కార్యకలాపాలతో కొన్నిసార్లు షెడ్యూల్స్ మారుతుంటాయి. ఈ నేపథ్యంలో.. భారతీయ రైల్వే శాఖ పలు రైళ్ల వేళల్లో మార్పులు చేసినట్లు ప్రకటించింది. ఇది ప్రయాణికులకు సరైన ప్రణాళిక చేసుకోవడానికి సహాయపడుతుంది. రైల్వే శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. తమిళనాడులోని రామేశ్వరం నుంచి సికింద్రాబాద్‌కు వచ్చే ప్రత్యేక రైలు వేళల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ రైలు జూన్ 13, 20, 27 తేదీలలో ఉదయం 9:15 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకోవాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల రాత్రి 7:00 గంటలకు బయలుదేరుతుంది. అంటే.. ఇది 19 గంటల 50 నిమిషాల ఆలస్యంతో నడుస్తుంది. సాధారణంగా రైళ్ల ఆలస్యానికి వాతావరణ పరిస్థితులు, ట్రాఫిక్, సాంకేతిక సమస్యలు, లేదా ట్రాక్ నిర్వహణ పనులు వంటివి కారణం కావచ్చు.కేవలం ఈ ప్రత్యేక రైలు మాత్రమే కాకుండా.. రైల్వే అధికారులు మొత్తం 37 ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేళల్లో కూడా మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. ఎక్కువగా తమిళనాడు నుంచి బయలుదేరే రైళ్ల వేళల్లో మార్పులు చేశారు. దేశవ్యాప్తంగా రైల్వే నెట్‌వర్క్ చాలా పెద్దది కాబట్టి, ఒక ప్రాంతంలో జరిగే మార్పులు ఇతర ప్రాంతాలపై కూడా ప్రభావం చూపుతాయి. ఈ మార్పుల వెనుక రైల్వే నెట్‌వర్క్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, రద్దీని తగ్గించడం, రైళ్ల సకాలంలో రాకపోకలను నిర్ధారించడం వంటి లక్ష్యాలు ఉండవచ్చు.ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు, తప్పనిసరిగా తమ రైలు వేళలను ధృవీకరించుకోవాలని రైల్వే శాఖ సూచిస్తోంది. దీనికోసం భారతీయ రైల్వేలు లేదా అధికారిక వెబ్‌సైట్లను సందర్శించి రైలు నంబర్‌తో వేళలను తనిఖీ చేయాలి. .

లేదా రైల్వే శాఖ అందించే అధికారిక మొబైల్ యాప్‌లను ఉపయోగించి రైలు స్టేటస్, వేళలను తెలుసుకోవచ్చు. అంతే కాకుండా.. సమీపంలోని రైల్వే స్టేషన్ ఎంక్వైరీ కౌంటర్లలో లేదా 139 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి కూడా సమాచారం పొందవచ్చు. రైలు వేళల గురించి తాజా సమాచారం తెలుసుకోవడం ద్వారా ప్రయాణికులు అనవసరమైన ఆలస్యం, ఇబ్బందులను నివారించవచ్చు. సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని నిర్ధారించడంలో రైల్వే శాఖ, ప్రయాణికుల సహకారం అత్యంత కీలకం.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీం ఊరట!



న్యూఢిల్లీ : అమరావతి మహిళలను కించపరిచారన్న అభియోగాలపై ఏపీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ చేసిన సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావుకి సుప్రీంకోర్టులో భారీ ఊరట దక్కింది. కొమ్మినేనిని తక్షణమే విడుదల చేయాలంటూ శుక్రవారం సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సాక్షి చానెల్ డిబేట్‌లో అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై గుంటూరు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణలో అరెస్టు చేసి ఏపీలో రిమాండ్ చేశారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అక్రమమంటూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది.టీవీ డిబేట్ లో విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఏం సంబంధం? అంటు మండిపడిన ధర్మాసనం ఆయన్ని వెంటనే విడుదల చేయండని ఆదేశించింది. టీవీ డిబేట్‌లో నవ్వినంత మాత్రాన అరెస్ట్ చేస్తారా?. అలాగైతే కేసుల విచారణ సందర్భంగా మేమూ నవ్వుతుంటామని.. వాక్ స్వాతంత్రాన్ని రక్షించాలి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని స్పష్టం చేసింది. అదే సందర్భంగా డిబేట్లను గౌరవప్రదంగా నిర్వహించాలని..కొమ్మినేని విడుదల సందర్భంగా అవసరమైన షరతులను ట్రయల్ కోర్టు విధిస్తుంది" అని ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది.

# భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీ.

తెలంగాణ ప్రభుత్వం భారీ ఎత్తున ఐఏఎస్‌లను బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ బదిలీల్లో మాజీ ఐఏఎస్ అధికారి, ఏఐసీసీలో కీలకంగా వ్యవహరిస్తున్న నాయకుడు తెలంగాణ ప్రభుత్వంలో తన హవా నడిపిస్తున్నారన్న విమర్శలు కొద్ది నెలలుగా విన్పిస్తున్నాయి. మంత్రి పదవుల ఎంపిక మొదలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల నియామకం వరకు ఆయన సిఫారసులు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. తాజా ఐఏఎస్ బదిలీల్లో ఆయన వర్గంగా ముద్రపడిన దాసరి హరిచందన, రాజీవ్ గాంధీ హన్మంతు, డీఎస్ లోకేశ్ కుమార్, నవీన్ నికోలస్‌కు పెద్దపీట వేశారని సచివాలయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షిస్తున్న రెవెన్యూ శాఖ కార్యదర్శిగా, సీసీఎల్‌ఏగా డీఎస్ లోకేశ్ కుమార్‌ను పూర్తి అదనపు బాధ్యతలతో నియమించడం కూడా హాట్ టాపిక్ అయ్యింది. ఈయన నియామకం వల్ల ఢిల్లీలోని మాజీ ఐఏఎస్‌తోపాటు ఇక్కడున్న ప్రభుత్వంలోని ముఖ్య నాయకుడికి భూముల లావాదేవీల సమాచారం ఎప్పటికప్పుడు వెళ్తుందని సీనియర్ అధికారుల్లో చర్చ జరుగుతున్నది. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల బదలాయింపు, భూ మార్పిడిపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్‌ఏ నవీన్ మిట్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎట్టకేలకు బదిలీ చేశారు. ప్రజలు, కాంగ్రెస్ నాయకుల ఒత్తిడికి కాంగ్రెస్ ప్రభుత్వం తలొగ్గక తప్పలేదంటున్నారు. ఆయన స్థానంలో ఎన్నికల కమిషన్‌లో పనిచేస్తున్న డిప్యూటీ సీఈవో డీఎస్ లోకేశ్ కుమార్‌ను పూర్తి అదనపు బాధ్యతలతో నియమించారు. మిట్టల్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యవేక్షిస్తున్న ఇంధన శాఖకు ముఖ్య కార్యదర్శిగా నియమించారు. సింగరేణి కాలరీస్ సీఎండీగా బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఒక వెలుగు వెలిగిన ఎస్సీ డెవలప్‌మెంట్ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ప్రాధాన్యం లేని శాఖను కేటాయించారు. తాజా బదిలీల్లో ఆయనను పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కార్యదర్శిగా ఉన్న జ్యోతి బుద్ధ ప్రకాశ్‌ను అక్కడి నుంచి తప్పించి ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శిగా నియమించారు. గత కొద్ది నెలలుగా ఈ విభాగంపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండడంతో అప్రమత్తమైన ప్రభుత్వ పెద్దలు ఎస్సీ డెవలప్‌మెంట్‌కు మార్చారంటున్నారు. బుద్ధ ప్రకాశ్ స్థానంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతును నియమించారు. ముక్కుసూటిగా, ఒంటెత్తు పోకడలతో వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రును బదిలీ చేసి ఆయన స్థానంలో మిక్కిలినేని మను చౌదరిని నియమించారు. సీడీఎంఏ లో అడిషనల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న జే.శంకరయ్య ను టీజీ ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గా, ఆయుష్ సంచాలకులుగా (ఎఫ్ఏసీ) ప్రొఫెసర్ పీ.శ్రీకాంత్ బాబును, టీజీఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పవన్ కుమార్ ను, ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా గుర్రం మల్సూర్ ను కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. మల్సూర్ ఇప్పటి వరకు పరిశ్రమల సంచాలకులుగా పనిచేశారు.

# అన్నింట్లో కమీషన్‌తో రూ.కోట్లకు పడగలెత్తారు

గద్వాల, జూన్ 13: సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్ల దోపిడీతో నడిగడ్డలో రైతులు విలవిలలాడుతున్నారని, అప్పులకు వడ్డీలు కట్టలేక భూములు కోల్పోగా ఆర్గనైజర్లు మాత్రం వందల ఎకరాలతో కోట్లకు పడగలెత్తారని వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ముందు రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. శుక్రవారం గద్వాల కలెక్టరేట్‌లో సీడ్‌పత్తి రైతులు, కంపెనీలు, ఆర్గనైజర్లతో రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, కమిషన్ సభ్యులు సమావేశం అయ్యారు. సీడ్ విత్తనోత్పత్తిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్గనైజర్లు, కంపెనీల దోపిడీపై వారు అనేక అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పెద్దరాముడు, లవన్న, లక్ష్మన్, గోపాల్, ఆంజనేయులు, గోపాల్, కిష్టమ్మలు తమ బాధలను చెప్పుకొచ్చారు. చాలా ఏళ్ల నుంచి సీడ్ పత్తిని పండిస్తున్నామని, గత కొన్నేళ్ల నుంచి సీడ్ విత్తనాలు ఫెయిల్ అయ్యాయని ఆర్గనైజర్లు, కంపెనీలు ప్రకటించి మోసం చేస్తున్నాయని వివరించారు. వాళ్లు ఇచ్చే సీడ్‌లో 30?శాతం బెరుకు ఉంటుందని వెల్లడించారు. దానికి కూడా మేము పెట్టుబడి పెట్టి నష్టపోయామని వివరించారు.విత్తనం, భూమిపై రైతులకు మాత్రమే హక్కులు ఉంటాయని త్వరలో కొత్తచట్టం ఈ మార్పులతో మీ ముందుకు వస్తుందని వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. పాలమూరు రైతులు కష్టజీవులు అని వారికి న్యాయం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు. విత్తనం చట్టాలు చాలా ఉన్నాయని వాటి ఆధారంగా అధికారులు అనేక మార్గదర్శకాలు ఇచ్చారని వివరించారు. అయితే 2014 నుంచి ఈ మార్గదర్శకాలను ఎవరు పాటించడం లేదని వివరించారు. అందుకే కంపెనీలు జీవోటీని తమకు అనుకూలంగా మార్చుకొని విత్తనాలు ఫెయిల్ అయినట్లు ప్రకటిస్తున్నాయని వివరించారు. కాగా అంతకు ముందు గద్వాల మండలం పుటాన్‌పల్లిలో సీడ్ పంటను పరిశీలించి రైతులతో వివరాలు తెలుసుకున్నారు.గద్వాలలో సీడ్ మాఫియా పెరిగిపోయిందని 40మంది ఆర్గనైజర్ల చేతిలో 40వేల మంది రైతులు నలిగిపోతున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రంజిత్‌కుమార్ కమిషన్‌కు వివరించారు. దాదాపు రూ.1000 వెయ్యి కోట్ల నుంచి 1500కోట్ల వ్యాపారం జరుగుతుందని వివరించారు. వాళ్లే సీడ్ ఇస్తారు.. అప్పుడు ఇచ్చి వడ్డీని వసూళ్లు చేస్తారు. కంపెనీల నుంచి కమిషన్ తీసుకుంటారు.. జిన్నింగ్ మిల్లుల్లో రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తారని వివరించారు. గత కలెక్టర్లతో చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని వివరించారు. రైతు సంఘం నాయకుడు వీవీ నర్సింహ, బీఆర్‌ఎస్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, కుర్వ పల్లయ్య, సీపీఐ, సీపీఎం నాయకులు వెంకటస్వామి, ఆంజనేయులు కూడా కమిషన్ ముందు పలు అంశాలను వివరించారు.సీడ్ పంటను పరిశీలించేందుకు కమిషన్ చైర్మన్ సభ్యులు పుట్టాన్‌పల్లిలో పర్యటిస్తున్నారు. అదే సమయంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కురువ విజయ్‌కుమార్ తన అనుచరులు, రైతులతో కలిసి అక్కడికి వచ్చారు. ఆర్గనైజర్ల దోపిడీ అరికట్టి రైతులకు న్యాయం చేయాలనే స్లోగన్ ఇస్తూ వచ్చారు.

కాంగ్రెస్‌లోని ఓ వర్గం నాయకులు విజయ్‌ను అడ్డుకొని వాగ్వాదానికి దిగారు. మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కలగజేసుకొని కమిషన్ చైర్మన్‌తో మాట్లాడించారు. తిరిగి వెళ్లే సమయంలో ముందు గొడవ పడిన నాయకులు తిరిగి విజయ్‌కుమార్‌తో ఘర్షణ దిగారు. ఇరువర్గాలు తోసుకున్నారు. పోలీసులు కాంగ్రెస్‌లోని ఓ వర్గంను ముందుకు తీసుకెళ్లి పంపించారు. తర్వాత బీఆర్‌ఎస్ నాయకుడు విజయ్‌కుమార్‌ను బలవంతంగా వాహనం ఎక్కించి ధరూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత విజయ్‌తో పాటు నలుగురిపై కేసు నమోదు చేశారు.

## మృత్యుంజయుడికి మోదీ పరామర్శ ..!

బాధితుడు విశ్వాస్ కుమార్ రమేష్ ప్రధాని మోదీకి వివరాలు చెబుతూ ... తాను ప్రాణాలతో బయటపడటం నమ్మలేకపోతున్నానని, విమానం బయలుదేరిన నిమిషానికి ప్రమాదం జరిగిందని చెప్పారు. టేకాఫ్ సమయంలో విమానం స్పీడ్ అందుకుందని, అయితే కొన్ని సెకన్ల పాటు ఫ్లైట్ ఫ్రీజ్ అయిందని, ఆ వెంటనే అతివేగంగా కిందకు పడిపోయి మండి పోయిందని చెప్పాడు . అ వెంటనే ఒక్కసారిగా మంటలు చుట్టుముట్టాయన్నారు. ఇక తాను కూర్చున్న సీటు ప్రాంతంలో కిటికీ ఉండటం, విమానం కూడా ఖచ్చితంగా గోడ అంచుకు చేరడంతో బెల్ట్ తీసి ఎగ్జిట్ గ్లాస్ పగులకొట్టి బయటకు వచ్చానన్నారు.. హాస్టల్ గోడ అంచు నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నానని తెలిపాడు. తన ఎదురుగానే ఎయిర్ హోస్టేస్ , రెండు జంటలు ఉన్నాయని కాని ఎవరినీ కాపాడేంత సమయం లేకపోయిందని.. ప్రమాద సమయంలో 20 సెకన్లు.. తనకు కాలిన గాయాలయ్యాయని చెప్పారు.. తన సోదరుడు కూడా అదే విమానంలో ఉన్నాడని తెలిపాడు. కాగా విశ్వాస్ కుమార్ రమేష్ ను పరామర్శించిన ప్రధాని మోదీ.. మెడికల్ విద్యార్థులను కూడా ప్రత్యేకంగా పలకరించి వారికిధైర్యం చెప్పారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

ఈ పెంపుదల ఉద్యోగుల నెలవారీ ఆదాయాన్ని గణనీయంగా పెంచుతుంది. తద్వారా వారికి పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా ఆర్థిక సహాయం లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు తమ జీతాల సవరణ, కరువు భత్యాల సకాలంలో విడుదల చేయాలని నిరంతరం కోరుతున్నారు. ఈ నేపథ్యంలో.. ఈ జీవో వారిలో కొంత సానుకూలతను నింపి, దీర్ఘకాలిక డిమాండ్లలో ఒకదానికి పరిష్కారం చూపినట్లైంది. ఇటీవల జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగుల పెండింగ్ డీఏల గురించి విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నారని, వీలైనంత త్వరగా రెండు డీఏలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగానే.. ఒక డీఏని విడుదల చేస్తూ జీవో జారీ చేశారు. డబ్బుల కొరత ఉన్నా ఉద్యోగుల సంక్షేమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆర్థికశాఖ వర్గాలు వెల్లడించాయి. ఉద్యోగులకు ప్రకటించిన ఒక డీఏ చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి నెలా సుమారు రూ. 200 కోట్ల అదనపు భారం, ఏడాదికి దాదాపు రూ. 2,400 కోట్ల అదనపు వ్యయం ఖజానాపై పడనుందని ఆర్థికశాఖ వర్గాలు లెక్కలు తీశాయి. మరోవైపు..పెద్ద ఎత్తున అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నిధుల కొరత రాకుండా చూస్తూనే, ఉద్యోగుల సంక్షేమానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా, ఇప్పటినుంచి ప్రతినెలా రూ. 700 కోట్లను రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ (పింఛన్ల) కోసం ఖర్చు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇది ప్రభుత్వం ఆర్థిక నిర్వహణలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుందని సూచిస్తుంది. జనవరి 2023 డీఏ విడుదలైనప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా పలు కరువు భత్యాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రస్తుతానికి.. జూలై 2023, జనవరి 2024, జూలై 2024 నాటి నుంచి రావాల్సిన డీఏలు ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అంటే.. ఈ జీవో విడుదలతో ఒక డీఏ క్లియర్ అయినప్పటికీ.. మరో మూడు డీఏలు ఇంకా బకాయిలుగా ఉన్నాయి. ప్రభుత్వం దశలవారీగా పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేస్తుందని ఉద్యోగ సంఘాలు ఆశిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే.. మిగిలిన డీఏలను కూడా విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ డీఏల విడుదల కేవలం ఉద్యోగుల వేతనాల పెంపు మాత్రమే కాదు.. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఉద్యోగుల కొనుగోలు శక్తి పెరిగి, మార్కెట్‌లో వినియోగం పెరుగుతుందని అంచనా. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ వారికి మేలు చేసే నిర్ణయాలను తీసుకుంటుందని ఆశిద్దాం. ఈ నిర్ణయం ద్వారా ఉద్యోగులలో నైతిక స్థైర్యం పెంపొంది, వారి పనితీరు మెరుగుపడుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

## తెలంగాణ వ్యాప్తంగా వానలు

ఈసారి నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలోకి ప్రవేశించాయి. మే నెల చివర్లోనే జోరు వానలు కురిశాయి. దీంతో అన్నదాతలు వ్యవసాయ పనులు ప్రారంభించారు. అయితే ఆ తర్వాత నాలుగైదు రోజులు అనగా జూన్ నెల ప్రారంభంలో వానలు పత్తా లేకుండా పోయాయి.. మాడు పగిలే ఎండలు జనాలను భయపెట్టాయి. ముందుగా విత్తనాలు వేసుకున్న రైతులు వరుణుడి రాక కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. వారి ఆశలు నెరవేరేలా.. గత రెండు మూడు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక హైదరాబాద్ పరిస్థితి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈక్రమంలో వాతావరణ శాఖ అధికారులు తెలంగాణకు రెయిన్ అలర్ట్ జారీ చేశారు. మరో ఆరు రోజులు తెలంగాణలో జోరు వానలు కురుస్తాయని తెలిపారు. అలానే పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆ వివరాలు..నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుకుగా కదులుతున్నాయి. ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న ఆరు రోజులు జోరు వానలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అంతేకాక గంటకు 40-50 కిలో మీటర్ల బలమైన గాలులు వీస్తాయని.. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అలానే నేడు(శుక్రవారం) కూడా భాగ్యనగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అంతేకాక శుక్రవారం నాడు నిర్మల్, ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలానే శనివారం నాడు మెదక్, వరంగల్, ఆదిలాబాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాక ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఇదిలా ఉంటే గురువారం ఉదయం తెల్లవారుజామున, అలానే రాత్రి సమయంలో కూడా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. సెల్లార్లలోకి భారీ ఎత్తున వాన నీరు చేరింది ట్రాక్టర్ల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నారు. ఇక ఆదిలాబాద్‌లో గురువారం పిడుగుపడి ఆరుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. మరి కొన్ని రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో జనాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## కేటీఆర్‌కు షాక్..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నోటీసులు జారీ చేశారు. గతంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణ నిమిత్తం ఈ నోటీసులు పంపించారు. ఫార్ములా ఈ కేసు దర్యాప్తులో భాగంగా కేటీఆర్‌ను విచారించాలని ఏసీబీ అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలో, ఈ నెల 28వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులో స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుతం కేటీఆర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం యూకే, అమెరికాలో ఉన్నారు. ఈ నేపథ్యంలో, ఏసీబీ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. తాను విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన వెంటనే విచారణకు హాజరవుతానని ఆయన ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే తనకు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని అన్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చిందని, అందుకే ఆయన కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని తెలిపారు. నోటీసులపై ఏసీబీకి లిఖితపూర్వక సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.